తాను ఏం మాట్లాడాలో
తెలిసిన వాడు తెలివైన వాడు
తాను ఏం మాట్లాడకూడదో
తెలుసుకోగలిగినవాడు వివేకవంతుడు
-స్వామి వివేకానంద

Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 302 | బుధవారం 20 మే 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## అమెరికాతో భారత్ డీల్

- అపాచీ హెలికాప్టర్లు, ఎం777ఏ2 హోవిట్జర్లు
- ప్రతిపాదనలకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్

2 లో



## 'వీధి కుక్కల తరలింపు ఆదేశాలు కొనసాగుతాయ్?'

- ఉపసంహరణకు సుప్రీంకోర్టు నో
- విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రాంగణాల నుంచి కుక్కలను తరలించాల్సిందే
- గతంలో ఇచ్చిన ఉత్తర్వుల అమలును పర్యవేక్షించాలంటూ రాష్ట్రాలకు ఆదేశం

2 లో

## ఐస్‌లాండ్ ప్రధానితో పీఎం మోడీ భేటీ

హైదరాబాద్ - సూర్య వాస్తవం



ప్రధాని మోడీ ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఐస్‌లాండ్ ప్రధాని క్రిస్ట్రాన్ మ్జొల్ ఫ్రోస్టాడోట్టిర్‌తో మోడీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించినట్లు మోడీ

- మిగతా 2లో..

## భారత్‌లో తీవ్రమైన ఆర్థిక తుపాను ముప్పు

- భారత్‌లో తీవ్రమైన ఆర్థిక తుపాను ముప్పుశ్రామిక వర్గాన్ని నష్టపరిచి, బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రణాళిక
- రాహుల్ గాంధీ

2 లో



# బండి భవిష్యత్ ఏంటి?

- బర్తరఫా? రాజీనామానా?
- నోరుమెదపని పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మౌనంపై పలు అనుమానాలు



హైదరాబాద్- సూర్య వాస్తవం

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ వ్యవహారం బీజేపీలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. కమలనాథులను డిఫెన్స్‌లో పడేసింది. బీజేపీలో చిచ్చు రగిల్చిందా? పార్టీని నిలువునా చీల్చిందా? అన్న చర్చ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు దూకుడు రాజకీయాలతో నిత్యం వార్తల్లో నిలిచిన బండి సంజయ్ నాయకత్వం, ఇప్పుడు వివాదాలతో డ్యామేజ్లో పడిందనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం బండి సంజయ్‌పై వేటు పడనుందనే చర్చ జరుగుతోంది. ఆయన్ను బర్తరఫ్ చేస్తారనీ, తన కుమారుడు చేసిన నిర్వాకానికి నిరసనగా ఆయనే తన పదవికి రాజీనామా చేస్తారన్న ప్రచారమూ జరుగుతున్నది. అయితే ఇప్పటికే బీజేపీకి పార్టీకి జరగాల్సిన నష్టం జరిగిందని పార్టీ అంతర్గత సమావేశాల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. మొత్తంగా బండి భగీరథ్, బండి సంజయ్ తండ్రి కొడుకుల చుట్టూ తిరుగుతున్న పోక్సో వివాదం కమలం పార్టీ ఉనికినే ప్రమాదంలో పడేసిందన్న చర్చ జరుగుతున్నది. ఆ పార్టీలో బండి సంజయ్ అంటే గిట్టని నేతలు పండగ చేసుకుంటున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు ఆ పార్టీ కీలక నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బండి సంజయ్ వ్యవహారం పై పెదవి విరుస్తున్నారు. పార్టీ పరువు తీశారని అసహనం వ్యక్తం చేస్తున్నారన్న టాక్ సైతం వినిపిస్తోంది. ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చి జోష్ నింపాడానే సంతోషం కొద్ది కాలం కూడా ఆ పార్టీకి మిగల్లేదు. ఆ సభకు మూడు నాలుగు రోజుల ముందు నుంచే బండి భగీరథ్ నిర్వాకం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కనీసం మోడీ సభతోనైనా ఆ సమస్యను

- మిగతా 2లో..



## కదులుతున్న కారులో మహిళా లాయర్‌పై అఘాయిత్యం

- మహారాష్ట్రలోని పుణేలో దారుణం

పుణే - సూర్య వాస్తవం

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ అనేది లేకుండా పోయింది. సామాన్యులపైనే కాదు మహిళా లాయర్లపై దుండగులు బరితెగి స్తున్నారు. తాజాగా

- మిగతా 2లో..

## మత్స్య సంపద ఎగుమతుల్లో అగ్రగామిగా ఏపీ

- మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం రూ.261కోట్లు నిధులు విడుదల
- అన్నం తగ్గించి చేపలు తినండి
- తుమ్మలపెంట సభలో సీఎం చంద్రబాబు

నెల్లూరు - సూర్య వాస్తవం

మత్స్య సంపద ఎగుమతుల్లో ఎపిని అగ్రగామిగా నిలుపుతామని, మత్స్యకారులు జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత తనదేనని, ఎవరూ అధైర్య పడొద్దని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం తుమ్మలపెంటలో జరిగిన 'మత్స్యకారుల సేవ-లో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేట నిషేధ పరిహారం

- మిగతా 2లో..






## నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్

థానే - సూర్య వాస్తవం

దేశవ్యాప్తంగా బుధవారం మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఎఐఒసిడి) పిలుపు మేరకు 20న బంద్ పాటించనున్నట్లు పేర్కొన్నాయి. సుమారు 15 లక్షలకు పైగా కెమిస్టులు, డ్రగ్గిస్టులు ఈ బంద్ లో పాల్గొననున్నారు. ఆన్ లైన్‌లో మందుల విక్రయాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నియంత్రించాలని, నకిలీ మందుల అమ్మకాలను నివారించాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఆన్ లైన్ లో మందుల విక్రయాలకు కేంద్రం అనుమతించిందని, ఏళ్లు గడిచినా నోటిఫికేషన్ ను వెనక్కు తీసుకోలేదని ఎఐఒసిడి అధ్యక్షుడు జగన్నాథ్ షిండే తెలిపారు. థానేలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ కంపెనీలు కేంద్రం ఇచ్చిన సడలింపులను దుర్వినియోగం చేస్తూ, 20 నుంచి 50 శాతం వరకు డిస్కౌంట్లు ఇవ్వడంతో అనైతిక పోటీ నెలకొందని అన్నారు. ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ విక్రయాల కారణంగా నకిలీ మందులు, యాంటి బయాటిక్స్, ప్రిస్క్రిప్షన్ లేని మందులు చెలామణి లోకి వచ్చాయని, ఇది ప్రజారోగ్యానికి, ముఖ్యంగా యువతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయని తెలిపారు.

## వెంటనే పాలమూరు- రంగారెడ్డి భూసేకరణ చేయాలి

- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఇతర ప్రాజెక్ట్‌ల్లోనూ వేగం పెంచండి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్- సూర్య వాస్తవం

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీహెచ్‌ఆర్డీ)లో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు సంబంధిత అధికారులతో సమీక్ష? నిర్వహించారు. జిల్లా సాగునీటి ప్రాజెక్ట్‌లకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే

- మిగతా 2లో..



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఐస్‌లాండ్ ప్రధానితో పీఎం మోడీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. "ఐస్‌లాండ్ ప్రధాని క్రిస్ట్రాన్ మ్జోల్ ఫ్రోస్టాడోట్టిర్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఐస్‌లాండ్‌తో ఉన్న స్నేహబంధాన్ని భారత్ ఎంతో విలువైనదిగా భావిస్తోంది. స్వచ్ఛ ఇంధనం, మత్స్య రంగం, సస్టైనబిలిటీ, జియోథర్మల్ ఎనర్జీ, కార్బన్ క్యాప్చర్ అండ్ స్టోరేజ్ వంటి రంగాల్లో సంబంధాలను మరింత మెరుగుపర్చే మార్గాలపై చర్చించాం" అని తెలిపారు. అలాగే బ్లూ ఎకానమీకి సంబంధించిన రంగాల్లో ఐస్‌లాండ్ ప్రతిభ ప్రశంసనీయమని మోడీ పేర్కొన్నారు. భారత్‌–ఈఎఫ్‌టీఏ (జుఖీూా) ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్ (ుజుూా) వాణిజ్య, పెట్టుబడి సంబంధాలకు మరింత ఊతమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారత్‌లో తీవ్రమైన ఆర్థిక తుపాను ముప్పు

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

భారత్‌లో తీవ్రమైన ఆర్థిక తుపాను ముప్పుశ్రామిక వర్గాన్ని నష్టపరిచి, బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రణాళిక
విఫలమవుతున్నాయని, ఆ తర్వాత వాటిల్లే భారీ నష్టాన్ని సామాన్యుడే ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాయ్‌బరేలీలో ఓ సభలో పాల్గొన్న రాహుల్, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను తప్పుబట్టారు. శ్రామిక వర్గాన్ని నష్టపరిచి, బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక వ్యవస్థను రూపొందించారని దుయ్యబట్టారు. పౌరులను విదేశీ ప్రయాణాలను తగ్గించుకోమని కోరుతున్న ప్రధాని.. తాను మాత్రం తరచూ విదేశాలకు వెళుతున్నారని విమర్శించారు. సమస్య పెట్రోల్, విద్యుత్ వాహనాలతో కాదని, అది ద్రవ్యోల్బణంతో అని ప్రధాని అర్థం చేసుకోవాలని సూచించారు. వెంటనే చర్యలు తీసుకుని దేశాన్ని రక్షించాలని కోరారు.

## కదులుతున్న కారులో మహిళా లాయర్‌పై అఘాయిత్యం

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్ర లోని పుణే లో దారుణ ఘటన చోటుచేసుకుంది. కదులుతున్న కారులో తనపై అత్యాచారం జరిగిందంటూ ఓ మహిళా లాయర్ ఆరోపించారు. ఈ ఘటనపై ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ముగ్గురిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాట్నాకు చెందిన మహిళా లాయర్ ఓ పని మీద ఆదివారం పుణేకు వచ్చారు. అక్కడే ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌లో బస చేశారు. హోటల్‌లోని పబ్‌లో మద్యం తాగుతుండగా.. పక్కనే ఉన్న ఇద్దరు వ్యక్తులతో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో వారంతా మరో పబ్‌కి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో కారులో వెళ్తుండగా.. వారిలో ఓ వ్యక్తి తనపై అత్యాచారం చేశాడని మహిళా న్యాయవాది ఆరోపించారు. ఆ తర్వాత వారు మరో ఇద్దరిని అక్కడికి పిలిచారని.. వారు కూడా తనను లైంగిక వేధింపులకు గురిచేశారని తెలిపారు. కాగా.. మహిళా లాయర్ ఫిర్యాదు మేరకు అఘాయిత్యం, లైంగిక వేధింపుల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కారు నంబరు ఆధారంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని అభిషేక్ నవనాథ్ ముక్తే, ధనుంజయ్ సోర్టే, ఆదేశ్ శిందేలుగా గుర్తించారు. నాలుగో నిందితుడి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు.

## మత్స్య సంపద ఎగుమతుల్లో అగ్రగామిగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

కింద రాష్ట్రంలోని 1.30 లక్షల మత్సకార కుటుంబాలకు రూ.261 కోట్లు విడుదల చేశారు. ఒక్కో కుటుంబానికీ రూ.20 వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మత్స్యకారుల వేటలో సాంకేతిక విప్లవం రానున్నదన్నారు. శాటిలైట్ ద్వారా ఎక్కడ మత్స్య సంపద ఉందనేది నేరుగా మత్స్యకారులకు చేరే విధంగా చేస్తున్నామని తెలిపారు. అప్పుడు ఉత్పత్తి అత్యధికంగా పెరుగుతుందన్నారు. ఎపికి సుమారు వెయ్యి కిలో మీటర్ల సముద్రం ఉందని, తమిళనాడు, ఇతర ప్రాంతాల నుంచి మత్స్యకారులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెట్రోలింగ్ కోసం నెల్లూరు జిల్లాకు నాలుగు బోట్లు కొనుగోలు చేశామన్నారు. మత్స్యకారులకు 200 మెకనైజ్డ్ బోట్లు కొనుగోలు కోసం రానున్న రోజుల్లో 60 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. ఇక్కడి నుంచి విదేశాలకు చేపలు ఎగుమతి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎపి నుంచే అత్యధికంగా ఎగుమతులు చేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగు తీసుకొస్తామన్నారు. సముద్రంలో అందులో దొరికే చేపలు, వేట అంతా మత్స్యకారుల సొంతమని తెలిపారు. రాష్రంలోని ప్రతి మత్స్యకారుడికీ సొంత ఇల్లు, నిర్మాణం తమ బాధ్యతన్నారు. ఏట ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు వేట నిషేద సమయంలో కేవలం రూ.4 వేలు ఇస్తున్నదాన్ని ప్రస్తుతం రూ.20 వేలకు పెంచింది టిడిపియేన న్నారు. నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నెలోని పిషింగ్ హార్బరును సాగర్ రక్షణ శాఖకు ఇస్తారని వైసిపి చేస్తోన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని వివరించారు. అది దేశ రక్షణకు సంబందించిన ప్రాజెక్టు అని, అందులో పనిచేయడానికి మత్స్యకారుల పిల్లలకు శిక్షణిచ్చి నియమిస్తామ న్నారు. ఇప్పుడు వైట్ రైస్ తినడం వల్ల కార్బోహైడ్రేడ్సు పెరిగి సుగర్ వంటి జబ్బులు వస్తున్నాయని, చేపల్లో ఎక్కువ ప్రొటీన్ ఉంటుందని, దీనిని తినడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని చంద్రబాబు తెలిపారు. ఎక్కువ మంది చేపలు తినడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చేపల వేట సమయంలో సముద్ర నాచు దొరుకుతుందని, ఇది ఎంతో ముఖ్యమైనదన్నారు. ఎక్కడైనా నీటి ద్వారానే నాగరికత వచ్చిందని, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, రాజమండ్రి నగరాలు నదులు ఉన్నందున బాగా అభివృద్ధి చెందాయని వివరించారు. ఎపి సముద్ర తీరాన్ని పర్యటక కేంద్రాలుగా మార్చడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, బీచ్ లు అభివృద్ధి చెందడం వల్ల విదేశీ పర్యాటకులు మన రాష్ట్రానికి వస్తారని తెలిపారు. అక్వా రంగానికి రూ.1.80 కరెంట్ ఇవ్వడం ద్వారా రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. రాయలసీమ డిపెన్స్, స్పేస్, ఆగ్రో పరిశ్రమల హబ్ గా మారుతుందని పేర్కొన్నారు. తిరుపతి వద్ద బుల్లెట్ తయారీ కంపెనీ వచ్చిందని, 18 నెలల్లో ఉత్పత్తి ప్రారంభం అవుతుందన్నారు. మత్స్యకారులనే కాదు చేనేత కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని తెలిపారు. తుమ్మలపెంటను ఆదర్శ గ్రామం చేస్తామని, రామాయపట్నం పోర్టు పూర్తి చేసి అందిస్తామన్నారు. నెల్లూరు జిల్లాకు కేవలం 50 రోజుల్లోనే రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ప్రపంచంలో జరుగుతోన్న యుద్ధం కారణంగా పెట్రో ధరలు పెరిగాయని, ఎరువులు, గ్యాస్ సమస్య ఉందన్నారు. తక్కువ వాడకం వల్ల ప్రయోజనం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కె. అచ్చెన్నాయుడు, సిఎండి ఫరూక్, ఆనం రామ నారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, ఎంఎల్ సి బీద రవిచంద్ర, ఎంఎల్ఎలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, కలెక్టర్ హిమాన్షు శుక్లా, తదితరులు పాల్గొన్నారు. సభలో మత్స్యకారులకు ముఖ్యమంత్రి చెక్కులు పంపిణీ చేశారు.

# అమెరికాతో భారత్ డీల్

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

అమెరికా ఆయుధాల కొనుగోలుతో భారత్ ముందు సాగిలపడుతోం దనటానికి తాజా డీలే ఉదాహరణగా చెప్పవచ్చు. ఇప్పటికే అమ్ములపొదిలో ఉన్న అపాచీ హెలికాప్టర్లు, హోవిట్జర్ ఫిరంగులకు నిర్వహణ, మద్దతు పరమైన సర్వీసులను అందించే ప్రతిపాదనలకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. భారత్‌కు రూ.1,909 కోట్లు (198.2 మిలియన్ డాలర్లు) విలువైన అపాచీ హెలికాప్టర్ల పరికరాలు, సపోర్ట్ సర్వీసులను అందిస్తామని వెల్లడించింది. ఎం777ఏ2 అల్ట్రా లైట్ హోవిట్జర్ ఫిరంగుల నిర్వహణకు మద్దతును అందించే ప్రతిపాదనకూ అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించిన అంచనా వ్యయం దాదాపు రూ.2,217 కోట్లు (230 మిలియన్ డాలర్లు). భారత్ వద్దనున్న అపాచీ హెలికాప్టర్ల సర్వీసింగ్‌కు బోయింగ్ కంపెనీ, లాక్‌హీడ్ మార్టిన్, హోవిట్జర్ ఫిరంగుల సర్వీసింగ్‌కు యూకేలోని క్యుంబ్రియాకు చెందిన బీఏఈ సిస్టమ్స్ కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తాయని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది.

**భారత్ మా ప్రధాన రక్షణ భాగస్వామి**

'అపాచీ హెలికాప్టర్ల (ఏహెచ్ –64ఈ) ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సాంకేతిక డేటా, ప్రచురణలు, సిబ్బంది శిక్షణ, సహాయక సేవలను తమకు అందించాలని భారత్ కోరింది. ఇందుకోసం అమెరికా ప్రభుత్వం, కాంట్రాక్టర్ల సహాయాన్ని అభ్యర్థించింది. దీంతోపాటు ఎం777ఏ2 అల్ట్రా లైట్ హోవిట్జర్ ఫిరంగుల దీర్ఘకాలిక నిర్వహణలోనూ సహాయాన్ని అందించాలని భారత్ విన్నవించింది. ఆ ఫిరంగుల అనుబంధ వస్తువులు, విడి భాగాలు, మరమ్మతు, శిక్షణ, సాంకేతిక సహాయం, లాజిస్టిక్స్ విభాగాల్లో సహకరించాలని భారత్ కోరింది. ఈ ప్రతిపాదనలకు మేం ఆమోదం తెలిపాం. అమెరికా–భారత వ్యూహాత్మక సంబంధాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ సహకారాన్ని అందిస్తున్నాం. మేం భారత్‌ను ఇండో–పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాలలో రాజకీయ స్థిరత్వం, శాంతి, ఆర్థిక పురోగతికి దోహదపడే ప్రధాన రక్షణ భాగస్వామిగా భావిస్తున్నాం. దాని భద్రతను మెరుగుపర్చేందుకే ఈ సాయం చేస్తున్నాం. దీనివల్ల భవిష్యత్ ముప్పులను ఎదుర్కొనేలా భారత్ సామర్థ్యం ఇనుమడిస్తుంది. ప్రాంతీయ ముప్పులకు అడ్డుకట్ట పడుతుంది. భారత్‌కు ఈ సహాయక సేవలను అందిస్తున్న ఫలితంగా అమెరికా రక్షణ సంసిద్ధతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదు' అని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది.

**భారత్ వద్ద ఎన్ని అపాచీలు ఉన్నాయి?**

భారత రక్షణ దళాల వద్ద మొత్తం 28 అత్యాధునిక అపాచీ హెలికాప్టర్లు ఉన్నాయి. వీటిలో 22 హెలికాప్టర్లు వాయుసేన వద్ద, 6 హెలికాప్టర్లు ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్ వద్ద ఉన్నాయి. అమెరికాకు చెందిన బోయింగ్ సంస్థతో వేర్వేరు సమయాల్లో చేసుకున్న ఒప్పందాల ప్రకారం ఒక్కో హెలికాప్టర్ ధర మారుతూ వచ్చింది. తొలి 22 అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు 2015లో భారత్ -- అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది. అవన్నీ 2020 నాటికే డెలివరీ అయ్యాయి. వీటన్నింటిని వాయుసేనకే అందించారు. ఇక 2025 జులైలో 3 అపాచీ హెలికాప్టర్లు, 2025 డిసెంబరులో మరో 3 హెలికాప్టర్లను భారత్ కొనుగోలు చేసింది. వీటిని ఆర్మీకి అందజేసింది.

**అపాచీల ధర ఎంత ?**

22 అపాచీ హెలికాప్టర్ల కోసం 2015లో కుదిరిన ఒప్పందం ప్రకారం, భారత వాయుసేనకు ఒక్కో హెలికాప్టర్ సగటున రూ.678 కోట్లు పడింది. 2025 సంవత్సరం నాటికి ఈ హెలికాప్టర్ల రేట్లు గణనీయంగా పెరిగాయి. ఆ ఏడాది భారత్‌కు అమెరికా డెలివరీ చేసిన 6 అపాచీ హెలికాప్టర్ల మొత్తం విలువ దాదాపు రూ.4,168 కోట్లు (930 మిలియన్ డాలర్లు). అంటే ఒక్కో హెలికాప్టర్ ధర దాదాపు రూ.860 కోట్ల నుంచి రూ.948.5 కోట్లు ఉంటుంది. ఈ ఒప్పందంలో హెలికాప్టర్లే కాకుండా వాటి విడిభాగాలు, అత్యాధునిక లాంగ్‌బో రాడార్‌లు, హెల్‌ఫైర్ క్షిపణులు, ఆయుధ సామగ్రి, పైలట్ల శిక్షణ కూడా కలిసి ఉన్నాయి.

## 'వీధి కుక్కల తరలింపు ఆదేశాలు కొనసాగుతాయ్?'

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

బహిరంగ ప్రదేశాలు, వీధుల్లో సంచరించే కుక్కలను అక్కడి నుంచి తరలించాల్సిందేనని సుప్రీంకోర్టు మరోసారి తేల్చి చెప్పింది. కుక్కల దాడుల తీవ్రతను, ముఖ్యంగా పసిపిల్లలపై జరుగుతున్న దాడులను ఏమాత్రం విస్మరించలేమని తెలిపింది. వీటి ముప్పు లేకుండా జీవించే హక్కు పౌరులకు ఉందని నొక్కి చెప్పింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల తొలగింపునకు సంబంధించి 2025 నవంబర్‌లో తాము జారీ చేసిన ఆదేశాలను సవరించబోమని స్పష్టం చేసింది. జంతు హక్కుల కార్యకర్తలు దాఖలు పిటిషన్లు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్?వీ అంజారియాలతో కూడిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం కొట్టివేసింది. అలాగే తమ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడింది.
'బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కల సంచారం తీవ్ర ఆందోళనకరంగా మారింది. గౌరవప్రదమైన జీవన హక్కు అంటే కుక్కల దాడుల భయం లేకుండా స్వేచ్ఛగా జీవించే హక్కు కూడా. ఈ విషయంలో రాష్ట్రాలు కేవలం ప్రేక్షకుల్లా ఉండలేవు. దేశవ్యాప్తంగా పిల్లలు, వృద్ధులు, విదేశీ పర్యాటకులు కూడా వీధి కుక్కల దాడులకు గురవుతున్నారు. పిల్లలు, వృద్ధులు తమ శారీరక శక్తి లేదా అదృష్టం మీద ఆధారపడి బతకాల్సిన సమాజాన్ని రాజ్యాంగం ఊహించలేదు. వీధి కుక్కల జనాభాను అరికట్టేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను పటిష్టం చేయాలి' అని ధర్మాసనం పేర్కొంది.

**ప్రతి జిల్లాలో జంతు జనన నియంత్రణ కేంద్రం**

భారత జంతు సంక్షేమ బోర్డు(ఏడబ్ల్యూ బీఐ) ఫ్రేమ్?వర్క్ నిబంధనలను కచ్చితంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే ప్రతి జిల్లాలో కనీసం ఒక పూర్తిస్థాయి జంతు జనన నియంత్రణ (ఏబీసీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రాల జనసాంద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైతే మరిన్ని ఏబీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా కోర్టు సూచించింది. అంతేకాకుండా జాతీయ రహదారులపై సంచరించే పశువుల సమస్యను కాలపరిమితిలో పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సమస్యపై పర్యవేక్షణ, సమన్వయ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించింది. వీధి పశువులను నియంత్రించేందుకు పనికిరాని పాత రవాణా వాహనాలను వినియోగించాలని ధర్మాసనం ఆదేశించింది.

**హైకోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు**

వీధి కుక్కల నిర్వహణ సమస్యను ఇకపై దేశవ్యాప్తంగా ఉన్న సంబంధిత హైకోర్టులు పర్యవేక్షించాలని ఆదేశించింది. ఈ విషయంలో తమ ఆదేశాలను అమలు జరిగేలా చూసేందుకు అన్ని హైకోర్టులు సుమోటోగా విచారణ చేపట్టాలని పేర్కొంది. రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ఆగస్టు 7లోపు తమ పరిధిలోని హైకోర్టులకు అమలు నివేదికలు సమర్పించాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే విధంగా నివేదిక సమర్పించాలని పేర్కొంది. దేశంలోని హైకోర్టులు నవంబర్ 17లోపు సమగ్ర అమలు నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. గతేడాది నవంబర్ 7న వీధి కుక్కల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ అంశంపై విచారణ చేపట్టింది. అప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు విద్యాసంస్థలు, ఆస్పత్రులు, క్రీడా ప్రాంగణాలు, బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రాంతాల నుంచి వీధి కుక్కలను తొలగించాలని ఆదేశించింది. పట్టుకున్న వీధి కుక్కలను మళ్లీ అదే ప్రాంతంలో వదలకూడదని కూడా స్పష్టం చేసింది. స్థానిక సంస్థలు వీధి కుక్కలను పట్టుకుని టీకాలు, శస్త్రచికిత్సలు చేసిన అనంతరం గుర్తించిన ఆశ్రయ కేంద్రాలకు తరలించాలని అప్పట్లో సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల బెడదను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి ఈ ఉత్తర్వులను జారీ చేసింది. ఆదేశాలకు దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.

## బండి భవిష్యత్ ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

పక్కదారి పట్టించవచ్చనే బీజేపీ చేసిన వ్యూహాత్మకమైన ఆలోచనకు ఈ అంశం దెబ్బకొట్టిందనే భావం వ్యక్తమవుతున్నది. ఈ ఘటన తర్వాత ఒకవర్గం బండి సంజయ్‌కి అనుకూలంగా, మరో వర్గం ప్రతికూలంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు నోరుమెదపడం లేదు. ఏం మాట్లాడితే ఏమవుతుందో అనే భావనలో ఉన్నారు. ఎందుకంటే భగీరథ్‌పై ఫోక్సో మరకలు కనిపిస్తున్న నేపథ్యంలో అటు బండికి మద్దతు ఇవ్వాలేక, అటు వ్యతిరేకించలేక మథన పడుతున్నారు. ఇప్పటికే ఈ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. కొన్నేండ్లుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మధ్య అంతర్గత కుమ్ములాటలు ఉన్న సంగతి తెలిసిందే, కలిసి ఒకే వేదిక మీద ఉన్నా ఎడమొహం, పెడమొహంగానే ఉంటారు. బండి కుమారుడు మైనర్‌పై లైంగికదాడికి పాల్పడినట్టు ఎఫ్‌ఐఆర్ నమోదు కావడంతో కిషన్‌రెడ్డి ఒక మాట కూడా మాట్లాడకపోవడంతో మధ్య ఉన్న విభేదాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. దీంతో కిషన్‌రెడ్డి అనుచరులు కూడా ఏది జరిగితే అది జరుగుతుందన్న దోరణితో ఉన్నారు. ప్రతి దానికి సంబంధించే డాక్టర్ కె. లక్ష్మణ్ కూడా బండిపై అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఇంతకు ముందు రాష్ట్ర బీజేపీ ఇన్‌ఛార్జీగా ఉన్న మంత్రి శ్రీనివాస్‌తోనూ బండి సంజయ్‌కి తీవ్ర విభేదాలు ఉన్నట్టు అప్పట్లో వార్తలొచ్చాయి. అందుకే ఆయన్ను అధిష్టానం తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జీల బాధ్యతల నుంచి తప్పించారని వినికిడి. ఈ క్రమంలో బండి సంజయ్ రాజీనామా చేయాలనే డిమాండ్‌కు వీరు మౌనంగా ఉంటూనే మద్దతు ఇస్తున్నట్టు పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతున్నది. పార్టీలో పెరుగుతున్న రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయి. బండి సంజయ్‌కుమార్‌ను మంత్రి వర్గం నుంచి తప్పించి ఎంపీ ఈటల రాజేందర్ లేదా ఎంపీ అర్వింద్‌కుమార్‌కు అప్పగిస్తారనే చర్చ మొదలైంది. ఇదే క్రమంలో బండికి అనుకూలంగా వర్గం కూడా బలమైన వాదనలు వినిపిస్తోంది. బండి సంజయ్ కుమార్‌కు, భగీరథ్ చేసిన తప్పుడు పనికి ఏం సంబంధం అని ప్రశ్నిస్తున్నారు. కుమారుడు చేసిన పనికి తండ్రికి శిక్ష? వేస్తారా? అని ఆయన అనుచరులు సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున్న ప్రచారం చేస్తున్నారు. ఈ ఘటన విషయంలో పార్టీ ఇప్పటివరకు ఒక లైన్ తీసుకోలేని దుస్థితిలో ఉన్నది. దీనిపై చాలా మంది నాయకులు వ్యక్తగత అభిప్రాయాలను చెబుతున్నారు. ఏమైనప్పటికీ పాము తన పిల్లలను తానే తిన్నట్టుగా.. ఆ పార్టీలో నేతల వ్యవహారం రాజకీయంగా మైలేజ్ తీసుకురా వడమేమో కానీ ఇప్పుడు వారి గోతులు వారే తవ్వుకునునే పరిస్థితులు దాపరించాయన్న చర్చ నేతల్లో సాగుతుంది. సొంత పార్టీ నేతలే సైలెంట్ మోడ్ లోకి వెళ్లడం, కీలక నాయకులు స్పందించకుండా దూరం పాటించడం, ఇప్పుడు మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఒకప్పుడు దూకుడు రాజకీయాలతో నిత్యం వార్తల్లో నిలిచిన బండి సంజయ్ నాయకత్వం, ఇప్పుడు వివాదాలతో డ్యామేజ్ లో పడిందనే చర్చ జరుగుతోంది. సొంత పార్టీ నేతలే సైలెంట్ మోడ్ లోకి వెళ్లడం, కీలక నాయకులు స్పందించకుండా దూరం పాటించడం, ఇప్పుడు మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

## వెంటనే పాలమూరు- రంగారెడ్డి భూసేకరణ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చెల్లింపులు జరిగేలా చూస్తామన్నారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్ట్‌లకు సంబంధించి వీలయినంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభు త్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి ప్రాజెక్ట్‌ల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో సహా అనుబంధ ప్రాజెక్ట్‌లు పూర్తి చేయడం ద్వారా 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. సమీక్ష?లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయ ణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీకృ ష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్లకృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

**–పాలమూరుకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతాం**
**–నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్.అంబేడ్కర్ సచివాలయంలోఉమ్మడి పాలమూరుకు చెందిన ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష? నిర్వహించారు. దేవాదుల, ఎస్ఎల్బీసీ సీతారామా ప్రాజెక్టులతో సమానంగా పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తి చేసి సమృద్ధిగా సాగు, తాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. పదిహేను రోజుల్లో పనుల వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ప్రాజెక్ట్ పనుల పురోగతి పై సమగ్ర నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా ప్రాజెక్ట్‌ల్లో పూడికతీత పనులను వర్షాకాలం లోపు చేపట్టాలని సూచించారు.

**పాలమూరు–రంగారెడ్డిని బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది :**
**పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

పాలమూరు–రంగారెడ్డిని బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మాట్లాడుతూ 90 శాతం పూర్తి చేశామన్న బీఆర్ఎస్ వ్యాఖ్యలు అబద్ధాలని పేర్కొన్నారు. రెండేండ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని 2015లో భూత్పూర్‌లో అప్పటి సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. పంపులు, మోటార్లు, సర్జ్ పూల్స్ కోసం రూ.35 వేల కోట్లు కేటాయించినా, పదేండ్లలో రూ.25 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయి ల్ సాగర్ వంటి ప్రాజెక్ట్‌లకు కాంగ్రెస్ హయాంలోనే రూ.8500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం రూ.6300 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు.

# సీపీఆర్‌తో ప్రాణాపాయం నుంచి కాపాడొచ్చు

- ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి
- 275 మంది డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లకు దశల వారీగా అవగాహన
- ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన శిక్షణ
- శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల ప్రదానం



**అనంతపురం వైద్యం – సూర్య వాస్తవం :** అకస్మాత్తుగా గుండె ఆగిపోయినా లేదా శ్వాస తీసుకోలేని వ్యక్తులకు ప్రాణాపాయం నుంచి కాపాడే సీపీఆర్(కార్డియోపల్మోనరీ పునరుజ్జీవనం) విధానంపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.మళీశ్వరి అన్నారు. ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత ఆధ్వర్యంలో హోమియోపతి, ఆయుర్వేద వైద్య విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్లు సుమారు 275 మందికి సీపీఆర్ పై దశల వారీగా శిక్షణ ఇచ్చారు. సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ కామేశ్ సహకారంతో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను మంగళవారం ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి హాజరయ్యారు. ఆర్ఎంఓ డాక్టర్ హేమలతతో పాటు పీడియాట్రిక్, అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ హరిణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ మల్లీశ్వరి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. మారిన, మారుతున్న జీవన సరళి నేపథ్యంలో చిన్న వయస్సుల్లోనే గుండెపోటుకు గురవుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పెద్ద, ఆడ, మగ తేడా లేకుండా చాలా మంది గుండెపోటుకు గురవుతున్నారన్నారు. గుండెపోటుకు గురైన వ్యక్తులకు ఏమాత్రం ఆలస్యం లేకుండా వెంటనే సీపీఆర్ చేస్తే ప్రాణాపాయం నుంచి కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ఈ విధానం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుంటే, అవగాహన పెంచుకుంటే ఎంతో మంది విలువైన ప్రాణాలు కాపాడవచ్చన్నారు. వైద్య, ల్యాబ్ విద్యార్థులకు సీపీఆర్ పై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్ఎంఓ డాక్టర్ హేమలతను సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు. డాక్టర్ హేమలత మాట్లాడుతూ.. వైద్య, ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులు చేసే వారికే కాకుండా మదర్స్ మిల్క్ బ్యాంక్ కు వచ్చే తల్లులు, ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు సైతం సీపీఆర్ పై అవగాహన కల్పించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని ప్రకటించారు. అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్లు పీడియాట్రిక్ డాక్టర్ హరిణి, డాక్టర్ రాధిక, స్టాఫ్ నర్సుల సహకారంతో తాను ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలుగుతున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి అవసరమైన సర్టిఫికెట్లు అందించిన సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ జ్యోతి, కామేశ్ ను అభినందించారు. కార్యక్రమంలో పీడియాట్రిక్ డాక్టర్ హరిణి, సిబ్బంది పాల్గొన్నారు.



# భవిష్యత్ అంతా ఏఐదే

- పీఆర్ డీఈఈ లక్ష్మీనారాయణ
- క్షేత్రస్థాయి ఉద్యోగులు ఇప్పటి నుంచే ఏఐపై అవగాహన పెంపొందించుకోవాలి
- ఏఐతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు



**అనంతపురం – సూర్య వాస్తవం :** భవిష్యత్ అంతా ఇక నుంచి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) దేనని, మారుతున్న కాలంతో పాటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే మెరుగైన ఫలితాలు వేగవంతంగా సాధించ గలమని పంచాయతీరాజ్ సబ్ డివిజన్–1 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. లక్ష్మీనారాయణ అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని పీఆర్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్.అండ్.బీ హౌసింగ్ శాఖలకు చెందిన ఇంజినీర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ వై. చిన్న సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండలాలకు చెందిన ఉద్యోగులు హాజరయ్యారు. వారినుద్దేశించి డీఈఈ లక్ష్మీనారాయణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. ఏఐ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ పరిపాలన, కార్యనిర్వాహణ సామర్థ్య పెంపు వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకుంటేనే ముందుకు పోగలమన్నారు. ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందించా లంటే ఏఐ కీలకం కానుందని స్పష్టం చేశారు. అనంతరం ఇంజినీర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ప్రయోగాత్మకంగా శిక్షణ ఇచ్చారు. కొందరు తమ సందేహాలను మాస్టర్ ట్రైనర్ ను అడిగి నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డీఈఈ శ్రీమన్నారాయణ, ఏఈఈ జమీల్ అహమ్మద్, పంచాయతీరాజ్ ఏఈఈ శేషయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, హౌసింగ్ ఏఈఈలు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జడ్ వీరారెడ్డి కాలనీ,దాసరి కాలనీ,బీసీ కాలనీ సిపిఎం కాలనీలలో నాలుగు చోట్ల సిపిఎం జెండా ఆవిష్కరించి సుందరయ్య విగ్రహా నికి పూలమాలలు వేసి నివా ళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నిర్మల రేణుక మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కా రం కోసం 1934లో నెల్లూరు జిల్లా అలగనిపాడులో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మికు సంఘా న్ని స్థాపించారు అన్నారు. వ్యవసాయ కార్మికుల కోసం కూలి పోరాటాలు భూమి పోరాటాలు అంటరానితనా నికి వ్యతిరేకంగా ఎన్నో పోరా టాలు చేసి ఆదర్శంగా నిలిచా రన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులను పేద లను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలలో పాల్గొని ప్రజల కోసం పాటుపడి న సుందరయ్య అడుగుజా డల్లో ఆయన స్పూర్తితో మేమంతా ప్రజలకు కోసం వారి సమస్యల కోసం పోరాడుతా మని ఆయన ఆశయాలను కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపి ఎం మండల కార్యదర్శి నిర్మల,మండల కమిటీ సభ్యు రాలు రేణుక,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్య క్షుడు చందు,రామేశ్వరీ,వ న్నురమ్మ,ఊర్మిళ,మున్ని,గం గాధర్ తదితరులు పాల్గొ న్నారు

# పర్యాటక రంగాభివృద్ధికి పటిష్ట చర్యలు

- లేపాక్షి హరిత హోటల్‌కు తక్షణమే పెయింటింగ్ పనులు, మెరుగైన నిర్వహణకు ఆదేశం
- వినియోగంలో లేని పర్యాటక ఆస్తులను లీజ్ విధానంలోకి తీసుకురావాలని సూచన
- పెనుకొండలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక



**శ్రీ సత్య సాయి బ్యూరో– సూర్య వాస్తవం:** శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యాటక రంగాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరిచేందుకు, పర్యాటక ఆస్తులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన అధ్యక్షతన జిల్లా పర్యాటక మండలి (డిస్ట్రిక్ట్ టూరిజం కౌన్సిల్ – డీటీసీ ) సమావేశం అత్యంత కీలకమైన చర్చలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పర్యాటక కార్యకలాపాల ప్రోత్సాహం, మౌలిక వసతుల కల్పనపై విస్తృతంగా సమీక్షించారు. జిల్లాలోని ముఖ్య పర్యాటక ప్రాంతాలలో సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా చారిత్రక ప్రాంతమైన లేపాక్షిలోని హరిత హోటల్‌కు తక్షణమే పెయింటింగ్ పనులు చేపట్టి, సముచిత నిర్వహణతో పర్యాటకులకు అత్యుత్తమ సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి సౌకర్యాలను శుభ్రంగా, ఆకర్షణీయంగా ఉంచాలని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రస్తుతం వినియోగంలో లేని పర్యాటక శాఖ ఆస్తులను తక్షణమే గుర్తించి, వాటిని లీజ్ విధానం ద్వారా వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. దీనివల్ల పర్యాటక శాఖకు ఆదాయ వనరులు పెరగడమే కాకుండా, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లా సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పేలా పెనుకొండలో "నివేదిత టీమ్" సమన్వయంతో ప్రాంతీయ వంటకాలు, సాంప్రదాయ నృత్యాలు, సంగీత కార్యక్రమాలతో కూడిన ఒక ఘనమైన ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలనే ఆసక్తిని జిల్లా కలెక్టర్ వ్యక్తం చేశారు. ఈ ఉత్సవాలు కేవలం జిల్లా వాసులకే కాకుండా, ఇతర రాష్ట్రాల పర్యాటకులను సైతం ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు ప్రైవేట్ పెట్టుబడిదారులు, పర్యాటక రంగ వ్యాపారవేత్తలు జిల్లాలో రిసార్టులు, ఎకో టూరిజం ప్రాజెక్టుల స్థాపనకు సంబంధించిన తమ వినూత్న ఆలోచనలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రతిపాదనలను అభినందించిన జిల్లా కలెక్టర్, జిల్లాలో పర్యాటకుల రాకను పెంచే ఇలాంటి ప్రాజెక్టుల అమలుకు పర్యాటక శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసయ్య, జిల్లా పర్యాటక మేనేజర్ ప్రతాప్ రెడ్డి ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతు పండుగ కార్యక్రమాలకు రైతాంగం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- పంట అధిక దిగుబడుల కోసం సమతుల్యత ఎరువులను వినియోగించుకోవాలి



**వేముల – సూర్య వాస్తవం:** మే 23వ తేదీన కడపలో నిర్వహించు రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొనేందుకు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. వేముల మండల పరిధిలోని వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రైతు పండుగ కార్యక్రమం కడపలో మేడ కన్వెన్షన్ సెంటర్ నందు 23 తేదీ నిర్వహించడం జరుగుతుంది కావున రైతు సోదరులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని మంచి దిగుబడులు శ్రమను తగ్గించుకొని సమయాన్ని ఆదాయాన్ని పెంపొందించుకోగలరని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనాలని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. వేముల మండల పరిధిలో కొత్తపల్లి మరియు చాగలేరు గ్రామాలలో పత్తి పంటలో ముందస్తు వేసవిలో సాగుచేసిన రసం పీల్చుపురుగుల బెడద ఎక్కువగా ఉన్నందున రైతులు సమతుల్యత పాటించి ఎరువులు వాడి పురుగుమందుల వినియోగం తగ్గించి ఖర్చు తగ్గించుకోవాలని, తెల్ల దోమ మరియు పచ్చ దోమ నివారణకు అసిటామి ప్రైడ్ 0.5 గ్రామ్ ఫర్ లీటర్ లేక ప్రోఫాన్ 2 మిల్లీలీటర్ ఆఫ్ వాటర్ మరియు ఇమిడి క్లోరోఫిడ్ మందును మార్చి మార్చి పిచికారి చేసుకోవచ్చు దాంతోపాటు వేప నూనె 5ఎశ్రీపర్ లీటర్ ఆ వాటర్ కలిపి పిచికారి చేసుకోగలరు అని రైతులకు మండల వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేష్, వీహెచ్ఏ ఇంతియాజ్ రైతులు పాల్గొన్నారు

# మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్



**కదిరి– సూర్య వాస్తవం :** కదిరి మున్సిపాలిటీ స్పెషలాఫీసర్ గా శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కదిరి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. మునిసిపల్ పాలకవర్గ సమయం ముగియడంతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు కుంటు పడకుండా ఆస్థానంలో స్థాయికి తగ్గ ఎవరైనా ఒక ఉన్నత స్థానం అధికారి ఉండాల్సి ఉంది అయితే మున్సిపల్ పాలకవర్గ సమయం ముగియగానే రాష్ట్ర ప్రభుత్వం అప్పటికప్పుడు కదిరి ఆర్డీవో వివిఎస్ శర్మను ప్రత్యేక అధికారిగా నియమించింది ఆయన కొంతకాలం పనిచేసిన తర్వాత కదిరి మున్సిపాలిటీ జనాభా అధికంగా ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ క్యాడర్ ఉన్న అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఉద్దేశంతోటి శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజను నియమించడంతో ఆయన మంగళవారం కదిరి మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలను స్వీకరించారు ప్రత్యేక అధికారికి తహసిల్దార్ రెడ్డి శేఖర్ ఎఫ్ఎసి మున్సిపల్ కమిషనర్ సందీప్ సిబ్బంది ఆరిఫ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా ముగిసిన శ్రీ సీతారామ అభయ వీరాంజనేయ స్వామి వారి 37వ సప్తాహ మహోత్సవాలు

**బ్రహ్మంగారిమఠం –సూర్య వాస్తవం :** బ్రహ్మంగారిమఠం మండలం బోడపాడు గ్రామం లో శ్రీ సీతారామ అభయ వీరాంజనేయ స్వామి వారి 37వ సప్తాహ మహోత్సవాలు ఘనంగా ముగిసినట్లు కమిటీ వారు తెలిపారు. స్వామివారికి వస్త్రాభిషేకం,ప్రత్యేక పూజలు గ్రామోత్సవం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్న దాన కార్యక్రమం గత ఎనిమిది రోజులపాటు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే సుధా, జిల్లా జెడ్పి చైర్మన్ రామ గోవిందరెడ్డి, మాజీ ఆర్టీసీ చైర్మన్ దుగాయ మల్లికార్జున రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు బిజి వేముల రామసుబ్బారెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు రత్నకుమార్ యాదవ్, నాగిశెట్టి పల్లె మాజీ సర్పంచ్ వాక మల్ల అనంతరెడ్డి పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**శింగనమల- సూర్య వాస్తవం :** శింగనమల మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ ముంత నరేష్ తండ్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త ముంత గొల్ల కొండప్ప, మృతిచెందిన విషయం తెలుసుకొని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వారి ఇంటికి వెళ్లి కొండప్ప భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే శింగనమల మండలం నాయనవారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పోలీస్ వెంకటనారాయణ మరణ వార్త తెలిసి, వారి నివాసానికి వెళ్లి పోలీస్ వెంకటనారాయణ గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నీటి కొరతతో బత్తాయి తోటలను కాపాడే విధానంపై రైతులకు అవగాహన



**శింగనమల- సూర్య వాస్తవం :** శింగనమల మండల పరిధిలోని వెస్ట్ నరసాపురం, నాగుల గుడ్డం తండా గ్రామాల పరిధిలోని నీటి ఎద్దడి ద్వారా వాడిపోయిన బత్తాయి తోటలను సందర్శించి తగు సూచనలు ఇచ్చినట్లు ఉద్యాన అధికారి శైలజ తెలిపారు. వేసవిలో ముఖ్యంగా నీటి నిర్వహణ ప్రతి చెట్టుకి రోజుకి డెబ్భై లీటర్ల నీరు ఇవ్వాలి.చెట్టు చుట్టూ నీరు నిల్వ కొరకు బేసిన్ విధానం,ఎండినగడ్డి,ఆకులు,కొబ్బరి చెక్కలు మల్చింగా ఉపయో గించాలని ఈ మల్చింగ్ ద్వారా ముప్పై నుండి నలభై శాతం ఎక్కువ కాలం నీరు నిల్వ ఉంటుంది అని ఉద్యాన అధికారి తెలియజేసారు. ఎరువులు యాజమాన్యంలో పదహైదు రోజులకు ఒకసారి 19:19:19 10 గ్రాములు లేదా పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, మైక్రో న్యూట్రింట్ మిశ్రమం ఐదు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలని తెలిపారు. మొక్క పెరుగుదల దశలో లో భాగంగా లైట్ ప్రూనింగ్ చేసి, ఎండిన కొమ్మలు తొలగించాలినీ .పండ్ల సంఖ్య తగ్గించి, అందులో చిన్న కాయల సంఖ్య ని తగ్గిస్తే మిగతా కాయల సైజు పెరిగి మంచి దిగుబడి వస్తుంది అన్నారు. నల్లి పురుగు తీవ్రత ఎక్కువగా ఉంటే స్పైనోసాడు 1 మిల్లీ లీటరు, వేప నూనెను 3 మీల్లి లీటరు ఒక లీటర్కి కలిపి స్ప్రే చేసుకున్నట్టు అయితే నల్లి ఒక నష్టాన్ని తగ్గించుకోవచ్చు అని ఉద్యాన అధికారి శైలజ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మరియు గ్రామ వ్యవసాయ సిబ్బంది మల్లేశ్వరి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** పట్టణ శివారులోని బూధగవి సమీపంలో సోమవారం అర్ధరాత్రి ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉరవకొండ నుండి గడేకల్ వైపు వేగంగా వెళ్తున్న ఒక కారు అకస్మాత్తుగా అదుపుతప్పి, రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు దంపతులు, అలాగే ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద శబ్దం విన్న వెంటనే స్థానికులు, అటుగా వెళ్తున్న వాహనదారులు వేగంగా స్పందించారు. క్షతగాత్రులను కాపాడి, వెంటనే 108 అంబులెన్స్కు సమాచారం అందించారు.

## ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**లింగాల - సూర్య వాస్తవం:** లింగాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో 2026-27 విద్యా సంవత్స రానికి గాను ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు ప్రిన్సిపాల్ వాసుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు అధికారిక వెబ్సైట్ (iti.ap.gov.in) ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ జూన్ 30గా నిర్ణయించినట్లు వెల్లడించారు. దరఖాస్తు చేసిన అనంతరం అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో లింగాల ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించే వెరిఫికేషన్కు హాజరుకావాలని వెరిఫికేషన్ సమయంలో 10వ తరగతి మెమో, ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్ (టీసీ), ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో పాటు అన్ని ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని సూచించారు. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్మన్ సివిల్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ట్రైనింగ్ వంటి కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని, శిక్షణ కాలంలో వివిధ కంపెనీలలో ఇంప్లాంట్ ట్రైనింగ్ కల్పించి, కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు 100 శాతం ప్లేస్మెంట్ అవకాశాలు కల్పించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9948608397, 9100843624, 9703853847 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

# భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం

- పురాణ ఇతిహాసాలు సమాజానికి నిత్య దిక్సూచికలు
- ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** భాగవత సప్తాహం కార్యక్రమం మోక్ష ప్రాప్తికి సోపానమని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం, ఎగువపల్లి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ బమ్మెర పోతన భాగవత భక్త సమాజం దంతలపల్లి శాఖ ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్యక్రమం గత వారం రోజులుగా శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా జరుగుతూ ఉంది.చివరి రోజైన మంగళవారం రాజ్యసభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మన పురాణ ఇతిహాసాలైన రామాయణం, మహాభారతం, మహాభాగవతం సమాజానికి నిత్య దిక్సూచికలన్నారు.రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం. ఒక ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో వాల్మీకి మహర్షి రామాయణం ద్వారా సమాజానికి తెలియజేశాడు. మహాభారతం ఒక ధర్మశాస్త్రం, ఒక నీతి శాస్త్రం.ధర్మార్థ కామ మోక్షాలను మానవునికి బోధించే మహాకావ్యం. మహా భాగవతం మోక్ష శాస్త్రం. శ్రీ మహావిష్ణువు దశావతారాల లీలా గాథా వైభవమే శ్రీమద్ భాగవతం. ప్రహ్లాదుడు, ధృవుడు, అంబరీషుడు, ముచికుందుడు, కుచేలుడు తదితర భక్తుల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రమే భాగవతం అన్నారు. భాగవత సప్తాహం కార్యక్రమాన్ని తొలుత గంగా నది తీరంలో, కలియుగ ఆరంభంలో శుక మహర్షి అధ్యక్షతన పరీక్షత్తు మహారాజు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పరీక్షిత్తు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి.అటువంటి పవిత్రమైన భాగవత సప్తాహం కార్యక్రమాన్ని తాడిపత్రి మండలం ఎగువపల్లిలో నిర్వ హించడం అభినందనీయమన్నారు. ఆధునిక మానవునికి అన్నీ ఉండి కూడా అశాంతితో అల మటిస్తున్నాడు. అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యా త్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక సమావేశాలు, ఆధ్యాత్మి కవేత్తలతో పరిచయాలు ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి భాగవతులు ఏ వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో భాగవతులు నరేంద్ర నాయుడు, రాఘవరెడ్డి, యాంకర్ శ్రీనివాస్ రెడ్డి, అన్నదాత శ్రీనివాస్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి ఎరికల్ రెడ్డి, నారాయణరెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు భాగవతులు పాల్గొన్నారు.


## మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆకస్మిక పర్యటన



**శింగనమల - సూర్య వాస్తవం :** ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సింగనమలలో ఆకస్మికంగా పర్యటించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని పరిశుభ్రత పరిస్థితులు, మురికి కాలువల సమస్యలు, రహదారుల స్థితిగతులు, ప్రజలకు అందుతున్న మౌలిక వసతులపై ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి గ్రామంలో ఉన్న సమస్యలు, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రత్యేకంగా శింగనమల మండల కేంద్రంలో కొనసాగుతున్న బస్టాండ్ ఆధునికీకరణ పనులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో చర్చించి, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని సూచించారు. త్వరలోనే ఈ పనులు పూర్తై ప్రజలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక బస్టాండ్ అందుబాటులోకి వస్తుంది అని తెలిపారు. అదేవిధంగా స్థానిక వ్యాపారులు, కూలీలు, వివిధ వృత్తులు నిర్వహిస్తున్న ప్రజలతో మాట్లాడి వారి జీవనోపాధి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వీరబల్లె పీహెచ్సినీ ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

- వైద్య సేవలపై పలు సూచనలు



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** వీరబల్లె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిమంగళ వారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆరిపుల్ల సూపర్వైజర్ రాఘవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ కె. నాగరాజు ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ప్రస్తుతం ఆసు పత్రిలో జరుగుతున్న పలు ఆరోగ్య కార్యక్రమాలు వ్యాక్సినేషన్, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు.

**వైద్య సిబ్బందికి కీలక సూచనలు, సలహాలు**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని డి ఎం హెచ్ ఓ సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడంలో సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ఆన్ గోయింగ్ ప్రోగ్రామ్స్ మరింత విజయవంతం కావడానికి అధికారులకు, సిబ్బందికి పలు కీలక సలహాలు, సూచనలు అందజేశారు. ఈ ఆకస్మిక తనిఖీ, సమీక్షా కార్యక్రమంలో వీరబల్లె ౹ాంజ వైద్యాధికారి డాక్టర్ జియావుల్లా ఆసుపత్రి సూపర్వైజర్ రాఘవ తో పాటు స్థానిక ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దేవుడిని సైతం రాజకీయాల్లోకి లాగడం బాధాకరం

- పెళ్లి చేసుకోవాలన్న అనుమతి తీసుకోవాలేమో
- భవిష్యత్తులో ప్రతిదానికి కూటమి నాయకులు సమాధానం చెప్పాలి
- కూటమి ప్రభుత్వంపై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆగ్రహం



**బి మఠం - సూర్య వాస్తవం :** దేవుడిని సైతం రాజకీయాలోకి లాగుతూ కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని అన్నారు. బ్రహ్మంగారి మఠం మండలం బోడపాడు గ్రామంలో మంగళవారం అవినాశ్ రెడ్డి పర్యటిస్తూ,కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ 'బోడపాడు గ్రామంలో గత వారం రోజులుగా ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు జరుగుతుంటే కూటమి ప్రభుత్వం అడ్డుకుంటుంది. పోలీసులను అడ్డం పెట్టుకొని గ్రామంలోని వైసీపీ నాయకులను వారం రోజులుగా స్టేషన్ చుట్టూ తిప్పు కుంటున్నారు. దేవుడితో పెట్టుకుంటే నాశనం అవుతారని కూటమి నాయకులు గ్రహించాలి.చివరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న వాటిని కూడా పోలీసులు అడ్డుకోవడం దారుణం. రాబోయే రోజులో వివాహాలు చేసుకోవాలన్నా కూటమి నాయకుల అనుమతి తీసుకోవాలేమో అని ప్రజలు అనుమానిస్తున్నారు. గ్రామంలో వైసీపీ నాయకులు ఏ కార్యక్రమం ఏర్పాటు చేస్తే పోలీసులను అడ్డం పెట్టుకొని అడ్డుకుంటున్నారు. కూటమి ప్రభుత్వంలో ఇంత అన్యాయమా అంటూ ప్రజలు ఛీ కొడుతున్నారు. దేవుడిని సైతం రాజకీయాల్లోకి లాగడం బాధాకరం. భవిష్యత్తులో ప్రతిదానికి కూటమి నాయకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుంది" అని అవినాశ్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో బి మఠం వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల అహోబిలాపురం ఉల్లి మెల్ల రోడ్డు పరిసర ప్రాంతాలలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఫీవర్ (జ్వర) సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ, వర్షాకాలం, వాతావరణ మార్పుల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు . అందువల్ల ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా జ్వరం, ఒంటి నొప్పులు వంటి లక్షణాలు ఉంటే వారికి తగిన వైద్య సలహాలు అందించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఇళ్లలోని డ్రమ్ములు, కూలర్లు, పూల కుండీలు, మరియు ట్యాంకులలో నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. దోమల లార్వా గుర్తించి వాటిని నిర్మూలించేందుకు అబేట్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. వారానికి ఒకరోజు 'డ్రై డే' గా పాటించాలని, నిల్వ నీటి పాత్రలను శుభ్రం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, చంద్రకళ, అమ్మని, మరియు ఆశా కార్యకర్త ప్రమీల పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో
# మద్యం తాగితే కఠినమైన జరిమానాలు

- చట్టప్రకారం అరెస్ట్ చేసి జైలుకు పంపే చర్యలు
- జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరం





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** చట్టవ్యతిరేకంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠినమైన జరిమానాలు విధించడంతో పాటు, అవసరమైతే చట్టప్రకారం అరెస్ట్ చేసి జైలుకు పంపే చర్యలు కూడా తీసుకుంటున్నారు అనంత పురం జిల్లా పోలీసులు.ఓపెన్ డ్రింకింగ్ లేదా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వారికి పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించి ఫైన్లు విధించారు.బహిరంగ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక డ్రైవ్‌లు మరియు తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ తనిఖీలలో భాగంగా 16 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ప్రత్యేక తనిఖీల ద్వారా 54 మంది బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకున్నారు. తాడిపత్రి సబ్-డివిజన్ పరిధిలో 21 మంది అనుమానితులను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కళ్యాణదుర్గం సబ్-డివిజన్ పరిధిలో జూదం నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేక దాడులు నిర్వహించి 4 ఎఫ్ఐఆర్‌లు, 22 పెట్టీ కేసులు నమోదు చేసి రూ.57,470 జరిమానా విధించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 14 మందిపై బైండోవర్ చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జిల్లా వ్యాప్తంగా 468 ఈ-చలాన్లు జారీ చేసి రూ.1,10,130 జరిమానా విధించారు.

## నారా లోకేష్ పర్యటన సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం:** టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కడప జిల్లా పర్యటనకు సర్వం సిద్ధమవుతోంది.ఈ నెల 21వ తేదీన కడప జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన కడప నియోజకవర్గ కార్యకర్తలు, నాయకుల సమన్వయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ),టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి సభా ప్రాంగణ ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. కడప - తిరుపతి రోడ్డులోని శ్రీ రాజరాజేశ్వరి కళ్యాణ మండపం ఎదురుగా సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సభకు భారీగా తరలివచ్చే నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా బాధ్యులకు సూచించారు.రాబోయే ఎన్నికలు,పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేసేందుకు ఈ సమన్వయ సమావేశం అత్యంత కీలకం కానుండటంతో,దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నారా లోకేష్ రాకను పురస్కరించుకుని కడప నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ ముఖ్య నేతలు ఇప్పటికే రంగంలోకి దిగి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# ఘనంగా సుందరయ్య 41వ వర్ధంతి

- కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు కొనసాగిస్తాం
- ప్రభుత్వ హాస్పిటల్ అండ్ యశోద హాస్పిటల్‌లో 120 మంది గర్భిణులు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ
- సీపీయం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్





**డోన్ - సూర్య వాస్తవం :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, నిస్వార్థానికి -- త్యాగానికి ప్రతిరూపం, నిరాడంబర కమ్యూనిస్టు జీవితానికి నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యని సీపీయం పట్టణ మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, రామాంజనేయులు కొనియాడారు.డోన్ పట్టణంలో సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా యశోద హాస్పిటల్‌లో డాక్టర్ సుంకన్న, ప్రభుత్వ హాస్పిటల్‌లో డాక్టర్ హనీఫ్ , డాక్టర్ కళ్యాణ్ సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు హాస్పిటల్స్‌లోని గర్భిణీ స్త్రీలు, బాలింతలకు బ్రెడ్లు మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీయం నాయకులు నక్కి శ్రీకాంత్, రామాంజనే యులు, మాణిక్యం శెట్టి, నాగ మద్దయ్య, షేమిమ్ బేగం, చిన్న రహిమాన్, శివరాం, నక్కి హరి మాట్లాడుతూ సుందరయ్య గారి జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.
1913 మే 1న నెల్లూరు జిల్లాలో జన్మించిన సుందరయ్య చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను గమనించారు. భూస్వామ్య వ్యవస్థలో రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న దోపిడీ ఆయనను తీవ్రంగా కలిచివేసింది. అదే ఆయనను కమ్యూనిస్టు భావజాలం వైపు నడిపించింది. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన తర్వాత రైతాంగ, కార్మిక ఉద్యమాలకు తన జీవితాన్ని అంకితం చేశారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ తన ఆస్తినంతటినీ ప్రజల కోసం, పార్టీ కోసం త్యాగం చేసి ఆదర్శంగా నిలిచారు. తన కుల సంకేతమైన "రెడ్డి" అనే పదాన్ని తొలగించు కుని ప్రజల నాయకుడిగా "సుందరయ్య"గా నిలిచారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వెట్టిచాకిరి, నిజాం పాలన, దేశ్ముఖ్ దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అగ్రభాగాన నిలిచి నాయకత్వం వహించారని పేర్కొన్నారు.
రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో కూడా సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లిన ఆయన నిరాడంబర జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమని తెలిపారు. నేటి యువత రాజకీయాలను కెరీర్‌గా చూస్తున్న సమయంలో సుందరయ్య జీవితం రాజకీయాల అసలు అర్థాన్ని గుర్తు చేస్తుందని, ప్రజల కోసం జీవించడం, త్యాగం చేయడం, సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడమే నిజమైన నాయకత్వ లక్షణాలని ఆయన నిరూపించారని పేర్కొన్నారు.దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, కార్పొరేట్ దోపిడీ, నిరుద్యోగం, రైతుల సంక్షోభం, కార్మిక హక్కుల హరణ వంటి సమస్యల నేపథ్యంలో సుందరయ్య ఆలోచనలు మరింత ప్రాసంగికమయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాజ్‌కుమార్, లతీఫ్, రామ్మూర్తి, మదనగోపాల్, శను, మాధవి, సర్వేజ్ఞమూర్తి తదితరులతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## కొంగనపల్లి రవిశంకర్‌కి అభినందన వెల్లువ



**పులివెందుల - సూర్య వాస్తవం:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల మున్సిపల్ పరిధి అధ్యక్షుడిగా కొంగనపల్లి రవిశంకర్ నియమితులయ్యారు.ఈ నియామకం పట్ల పార్టీ శ్రేణులు ఆయన అభిమానులు, మరియు బంధువుల నుంచి అభినందన వెల్లువ వెల్లి వెలిసింది. మంగళవారం ఆయనకు పలువురు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు స్వయంగా కలిసి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన వైఎస్సార్సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తారని తెలిపారు. అలాగే ఈ పదవి పూర్తి సహకారం అందించిన కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి, వైఎస్ మనోహర్ రెడ్డికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు సమర్పించారు. ఈ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పులివెందులలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని రవిశంకర్ ను ఘనంగా సత్కరించారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగల వీరాంజనేయులు, కావలి కృష్ణ తేజ,కుప్పాల శ్రీరామ్ సుబ్బయ్య,బత్తెన శేఖర్,ఇప్పట్ల రామచంద్ర, ఆలమూరు పెద్ద వీరయ్య,చిన్నకోట్ల రాజా, ఐటి వింగ్ అధ్యక్షుడు శివ, రామాంజనేయులు. వీరితో పాటు వైఎస్సార్సీపీ వైపు నుండి పెద్ద సంఖ్యలో అభిమానులు,వైఎస్సార్సీపీ కార్యకర్తలు మరియు బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని రవిశంకర్‌కు శుభాకాంక్షల వర్షం కురిపించారు.

# తూగుట్ల మధు
# అర్ధ జ్ఞానంతో మాట్లాడడం హాస్యాస్పదం

- ప్రతి విషయాన్ని జగన్ రెడ్డికి ముడి పెట్టడం సరికాదు
- వైసీపీ నాయకుల మండిపాటు



**పులివెందుల- సూర్య వాస్తవం :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రతి విషయానికి జగన్‌కి ముడి పెట్టడం టిడిపి నేతలకు అలవాటుగా మారిందని, తూగుట్ల మధు అవగాహన లేమితో అర్ధ జ్ఞానంతో మాట్లాడడం హాస్యాస్పదమని పులివెందుల వైసీపీ నాయకులు మున్సిపల్ విభాగం అధ్యక్షులు కొంగనపల్లి రవి, జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి కనక గంగాధర్, పట్టణ కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం జగన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో వారు మాట్లాడుతూ తూగుట్ల మధు అర్ధ జ్ఞానం తో మాట్లాడటం హాస్యాస్పదమని, కేంద్ర ప్రభుత్వం లో కీలక భాగస్వామ్యులుగా ఉంటూ అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రం లో పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి సెస్సుల పేరు తో జేబులు నింపుకోవడం చంద్రబాబుకు సిగ్గుచేటని, ఏ మాత్రం అవగాహన లేకుండా తూగుట్ల మధు మతి భ్రమించి అర్థం పర్థం లేకుండా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉన్నదని, అధికారంలోకి రాగానే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అంతులేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, లోకేష్ ఈ రోజు ఎందుకు ప్రక్క రాష్ట్రాల కంటే అధిక ధరలకు పెట్రోల్ డీజిల్ అమ్మకాలు జరుగుతున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలని, ఎక్కడ లేనివిధంగా పెట్రోల్ డీజిల్ పై అధిక వ్యాట్, రోడ్ డెవలప్మెంట్ సెస్ అంటూ సామాన్యుల పై విపరీతమైన భారం మోపడం జరుగుతోందని, సామాన్యులకు సంక్షేమం ,అభివృద్ధి లేదు ,రైతాంగానికి పెట్టుబడి సాయం, మద్దతు ధరలు లేక మన రాష్ట్రం నుంచి పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, కేవలం రెండేళ్లల్లో హరితాంధ్రప్రదేశ్‌ను అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదని, ఈ కూటమి ప్రభుత్వం నిర్వాకం వలన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత అసంతృప్తి పెరిగింది, ఈ చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలే మట్టి కరిపించి కూటమి నాయకులను తరిమి కొట్టే రోజు త్వరలోనే వస్తుందని హెచ్చరించారు.

## మరణించిన కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

- ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ఎక్స్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి





**గార్లదిన్నె - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కమలాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో నివాసముంటున్న కె.రామప్ప మరణించారు. విషయం తెలుసుకొన్న ఎక్స్ ఎంపీపీ మంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి రామప్ప ఇంటికి వెళ్లి రామప్ప పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి మీకు అండగా మేముంటాము అని భరోసా ఇచ్చి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంక్ చైర్మన్, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి, ఎక్స్ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ క్వారీలపై సీఎంకు ఫిర్యాదు చేస్తాం..

- రాష్ట్ర మైనింగ్ అధికారులు అక్రమ క్వారీలపై విచారణ చేపట్టాలి..
- అక్రమ క్వారీ నిర్వహిస్తున్న కాంతారావుపై చర్యలు చేపట్టారా?
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి లక్షల రూపాయల సొమ్ము చేసుకుంటున్న క్వారీ యజమానులు
- కాంతారావు పై విజిలెన్స్ 30 కోట్ల జరిమానా వేసినా కాలయాపనకి పరిమితం?
- చోద్యం చూస్తున్న మైనింగ్, రెవిన్యూ ప్రజా ప్రతినిధులు
- నెలసరి వాటాలతో కాలయాపన చేస్తున్న అధికారులు....
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే సహించేది లేదు..: చిందనూర్ నాగరాజ్





**రాయదుర్గం - సూర్య వాస్తవం :** రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామ పరిధిలో తెలుగుదేశం పార్టీకి చెందిన టీవీఎస్ కాంతారావు అనే వ్యక్తి అక్రమంగా రోడ్ మెటల్ క్వారీ నిర్వహిస్తూ, ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా క్రషర్లు నడుపుతున్న విషయం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ అక్రమ క్వారీలపై సీఎంకు ఫిర్యాదు చేస్తామని, చిందనూరు నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా సింధనూరు నాగరాజు మాట్లాడుతూ... రాష్ట్ర మైనింగ్ అధికారులు అక్రమ క్వారీలపై విచారణ చేపట్టాలని, అక్రమ క్వారీ నిర్వహిస్తున్న కాంతారావు పై చట్టపరమైన చర్యలు చేపట్టే విధంగా సర్వం సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వానికి గండి కొట్టి కోట్ల లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న క్వారీ యాజమాన్యాలపై మైనింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాంతారావు పై గతంలో విజిలెన్స్ అధికారులు 30 కోట్ల జరిమానువేసిన కాలయాపానికి పరిమితమై ప్రభుత్వానికి 30 కోట్లు ఎగ్గొట్టి కోట్లు చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. అధికారులు నెలసరి వాటాలతో కాలయాపన చేస్తూ అబ్బం గడపడం ధర్మం కాదని, మైనింగ్ రెవెన్యూ ప్రజాప్రతినిధులు అక్రమ క్వారీలపై చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత క్వారీకి సరైన లీజు లేకపోవడం, క్రషర్లకు అవసరమైన అనుమతులు లేకపోవడం మాత్రమే కాకుండా, ప్రస్తుతం మరొక కొత్త అనుమతి లేని క్రషర్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించినట్లు సమాచారం అందుతోంది. ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా ప్రతిరోజూ లక్షల రూపాయల విలువైన రోడ్ మెటల్‌ను కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి ప్రాంతానికి తరలిస్తూ ప్రభుత్వానికి రావలసిన రాయల్టీ, జీఎస్టీ, ఆదాయపు పన్ను తదితర ఆదాయాలను భారీ స్థాయిలో ఎగ్గొడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.
గతంలో కూడా టీవీఎస్ కాంతారావు అక్రమ క్వారీ నిర్వహణ కారణంగా విజిలెన్స్ శాఖ ద్వారా దాదాపు రూ.30 కోట్ల జరిమానా విధించబడినప్పటికీ, ఆ మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించకుండా న్యాయస్థానాలలో స్టేలు పొందుతూ కాలయాపన చేస్తున్నారని ప్రజల్లో విస్తృత చర్చ జరుగుతోంది. ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే, తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బంధువునని, మీరు తనకు కుటుంబ సభ్యులని, నారా చంద్రబాబు నాయుడు తనకు తమ్ముడవుతారని అలాగే నారా లోకేష్ బాబుకు తాను పెదనాన్న అవుతానని చెప్పుకుంటూ అధికారులను బెదిరిస్తూ, "నన్ను ఎవరూ ఆపలేరు" అనే ధోరణితో ఈ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల కారణంగా అధికారులు కూడా తగిన చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారనే భావన ప్రజల్లో ఏర్పడింది. రాయదుర్గం నియోజకవర్గ ప్రజలలో, స్థానిక శాసనసభ్యులు కూడా ఈ అక్రమ వ్యవహారాలపై స్పందించకపోవడంతో అనుమానాలు మరియు అసంతృప్తి పెరుగుతున్నాయి. అక్రమ బుహారాలలో స్థానిక శాసనసభ్యులకు భాగస్వామ్యం ఉందని అందుకే ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నప్పటికీ ఆపడం లేదనే అనుమానాలు ప్రజల్లో మరియు మీడియా వారి భావనలో ఉన్నాయి. ఈ అక్రమ దందాల వల్ల ప్రభుత్వానికి ఆర్థిక నష్టం మాత్రమే కాకుండా, ప్రభుత్వ ప్రతిష్ఠకు మరియు మీ కుటుంబ ప్రతిష్ఠకు కూడా చెడ్డ పేరు వస్తోందని ప్రజలు భావిస్తున్నారు.

**అందువల్ల, ఈ అంశంపై మీరు వ్యక్తిగతంగా దృష్టి సారించి:**

నేమకల్లు గ్రామ పరిధిలో జరుగుతున్న అక్రమ రోడ్ మెటల్ క్వారీ కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపించాలి. అనుమతి లేని క్రషర్లను తక్షణమే నిలిపివేసి సీజ్ చేయాలి. ప్రభుత్వానికి బకాయిగా ఉన్న జరిమానాలు, రాయల్టీలు, ఇతర పన్నులను పూర్తిగా వసూలు చేయాలి. అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ వ్యవహారంలో ఎవరైనా ప్రభావం చూపినా, నిస్పక్షపాతంగా వ్యవహరించి ప్రభుత్వ నిబద్ధతను ప్రజలకు చాటాలి. మీరు ఈ విషయంపై వెంటనే స్పందించి న్యాయబద్ధమైన చర్యలు తీసు కుంటారని రాయదుర్గం ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

## పెద్దమ్మతల్లి ఊరిదేవరలో పాల్గొన్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి - సూర్య వాస్తవం :** స్థానిక మండల పరిధిలో నెమలపల్లి గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి ఊరు దేవర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమలను నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని అనంతరం నాయకులు కార్యకర్తలు ఆహ్వానం మేరకు ఇంటింటికి వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించిన గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి టిడిపి ఇన్చా ర్జ్ గుమ్మనూర్ ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పామిడి మండలం, పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామ పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



**లక్కిరెడ్డిపల్లె - సూర్య వాస్తవం :** మండలంలోని దిన్నెపాడు గ్రామం మంగళపల్లికి చెందిన దిన్నెపాటి లక్ష్మీదేవి (50) సోమవారం సాయంకాలం నరసింహరాజుగారిపల్లి సమీపంలోని రావుల పాపిరాజు పొలం వద్ద వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు లక్కిరెడ్డిపల్లె ఎస్ఐ శోభ తెలిపారు. పోలీసులు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణాపురంకి చెందిన లక్ష్మీదేవి భర్తకు ఈ మధ్య కాలంలోనే గుండెపోటు రావడంతో బాధపడుతున్నాడని తన భర్తతో మాట్లాడుతూ సుమంగళిగా చావాలని భర్తతో తెలుపగా ఈ విషయం తమాషాగా భావించారు. అయితే సోమవారం మధ్యాహ్నము ఇంటి నుంచి వెళ్లిపోయి ఊరు సమీపంలో వేప చెట్టుకు వేలాడుతూ కనిపించింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని శవ పరీక్షల కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. మృతురాలు బంధువులు కుమారులు కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు.

## చెంచర్ల పల్లె హరిజనవాడకు దారి ఏర్పాటు



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** మండలంలోని మారుమూల ప్రాంతమైన బీ.ఎర్రగుడి పంచాయతీలోని చెంచర్లపల్లి హరిజనవాడకు కొంతకాలంగా దారి లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు.దీంతో ఉపాధి హామీ పథకం ద్వారా మంగళవారం చెంచర్లపల్లి హరిబాబు పనులు ప్రారంభించారు. ఎంపీడీవో రెడ్డయ్య పరిశీలించి చెంచర్లపల్లి హరిజనవాడకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని దారితో పాటు త్రాగునీరు అందిస్తామన్నారు ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందించి హరిజనవాడకు అన్ని సదుపాయాలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ ఏఈ భాష ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవీరభద్రస్వామి దేవస్థానానికి కానుకలు బహూకరణ

-5 కేజీల విభూతి, గ్రంధం
-అఘోరలింగేశ్వర స్వామి వారికి 2 శంఖములు
-శాశ్వత అన్నదాన పూజలకు రూ.30,00,000
-శాశ్వత పూజలకు రూ.30,00,000

**రాయచోటి - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా పరిధిలోని రాయచోటి పట్టనము నందు వెలసిన శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానానికి ఆలయ ఛైర్మెన్ తిరుమల మనోజ్ కుమార్ శబరిమల నుండి 5 కిజిల విభూతి, గంధం తెచ్చి మంగళవారం స్వామి, అమ్మవారికి, సమూహ దేవస్థానాలకు అందజేశారు. కమిటీ సభ్యులు కారంశెట్టి గిరి 2 శంఖములు కాశి నుండి తీసుకొని వచ్చి వీరభద్రస్వామి వారికి, శ్రీ అఘోరలింగేశ్వర స్వామి వారికి అందజేశారు. శాశ్వత అన్నదానం పూజలకు రూ.30,00,000, శాశ్వత పూజలకు రూ.30,00,000, మొత్తం రూ. 60,00,000 ఫిక్స్ డిపాజిట్ చేశారాని ఆలయ ఛైర్మెన్ తిరుమల మనోజ్ కుమార్, పాలకమండలి సభ్యులు యం.రెడ్డమ్మ, కే.రవి శంకర్, జి.నాగేశ్వర్లు, బి.సుభారతి, కే.నాగమణి, టి.యస్. రమణారావ్, ఓ.సుబ్రహ్మణ్యం, కే.గిరి, బి. రామాదేవి, రణెమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.వి.రమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.



## గత వైసీపీ పాలన దాష్టీకానికి దళితుల చావులే పరాకాష్ట

### - ఎమ్మెల్యే కందికుంట




**కదిరి - సూర్య వాస్తవం:**
గత వైసీపీ పాలనలో దళితుల మరణాలకు కారణమైన గత ప్రభుత్వం మే 19 తేదీ గుర్తుగా దళితవాడలో సంస్మరణ కార్యక్రమానికి పిలుపునిస్తూ నేడు దళితివాడ సందర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చారు, మంగళవారం ఆయనవాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో ఎస్సీలపై జరిగిన ప్రధాన దౌర్జన్యాలను గుర్తు చేస్తూ వీ, సుబ్రహ్మణ్యం మరణించిన తేదీ మే 19 ,2022 ఎస్సీ బాల కులస్తులు అయిన వైసీపీ ఎమ్మెల్సీ వద్ద కారు డ్రైవర్ గా పనిచేస్తున్న తరుణంలో అతడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఘటనను దళిత సామాజిక వర్గాలకు తెలియచేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు, అంతేకాకుండా కరోనా సమయంలో డాక్టర్ సుధాకర్ మరణానికి కారణమైన వైసిపి ప్రభుత్వం ఆయనను హింసించి , ఆయన చావుకు కారణమయ్యారని, ఆయన మరణించిన తేదీ మే 21బి2021 కాగా ఈ రెండు రోజుల కార్యక్రమాలను దళిత సామాజిక వర్గాలకు గుర్తింపు అయ్యే విధంగా దళితవాడలలో నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు, దళితుల పట్ల గత వైసిపి ప్రభుత్వానికి చావులే తప్ప సంస్కరణలు లేవని విమర్శించారు, కాదా పెట్రోలు, డీజల్ ధరలు పెంచారని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ అమెరికా, ఇరాన్ యుద్ధాల వల్ల చమురు సంక్షోభం ఏర్పడిందని వీటి ప్రభావం ప్రపంచ దేశాలపై ప్రభావం పడుతుందని జగన్మోహన్ రెడ్డి భావించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనివాండ్ల జయరాం, తెలుగుదేశం పార్టీ నాయకులు జి చైతన్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎం ఎన్ విశ్వనాథ్, తెలుగు యువత నాయకులు గూని వాండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నీలం సంజీవరెడ్డి గొప్ప పరిపాలనా దక్షుడు

### - సంజీవరెడ్డికి భారతరత్న ప్రధానం చేయాలి

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**వేంపల్లె - సూర్య వాస్తవం:** స్వర్గీయ నీలం సంజీవరెడ్డి 113వ జయంతిని వేంపల్లె లో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ నీలం సంజీవరెడ్డి అసలు సిసలైన స్వాతంత్ర సమరయోధుడు అని,క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని నాలుగు సంవత్సరాల పాటు దుర్భర జైలు జీవితాన్ని గడిపారన్నారు. సంజీవరెడ్డి గొప్ప పరిపాలనా దక్షుడు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా,ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, లోక్సభ స్పీకర్గా, రాష్ట్రపతిగా అనేక పదవులు అలంకరించారు. ఒక్క ప్రధానమంత్రి పదవి తప్ప అన్ని పదవులు అలంకరించారు.ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి అలంకారం తెచ్చారు. ఏపీసీసీ అధ్యక్షునిగా, ఎఐసిసి అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన అసలు సిసలు కాంగ్రెస్ నాయకుడు. స్వయంకృషి,స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు మాన్యుడు, అసామాన్యుడు కాగలడని,ఒక రైతు బిడ్డ రాష్ట్రపతి కాగలరని, ఒక పల్లెటూరి వాసి ఢిల్లీ నేత కాగలడని సంజీవరెడ్డి నిరూపించారు. బస్సు రూట్ల జాతీయకరణ విషయమై సుప్రీంకోర్టు ప్రతికూల వ్యాఖ్యలు చేసినందుకు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నైతిక విలువలు కలిగిన నాయకుడు సంజీవరెడ్డి. శ్రీశైలం డ్యాం,నాగార్జునసాగర్, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సంజీవరెడ్డి మానస పుత్రికలు. ఔషధ మొక్కలలో శ్రేష్టమైనది సంజీవని మొక్క. రాజకీయ నాయకుల్లో శ్రేష్టుడు నీలం సంజీవరెడ్డి. నిక్కమైన నీలం లాంటివాడు నీలం సంజీవరెడ్డి. లోక్సభ స్పీకరు నిష్పాక్షికంగా ఉండాలన్న ఉద్దేశంతో స్పీకర్ అయిన వెంటనే పార్టీకి రాజీనామా చేశారు. ఇంతవరకు భారత రాష్ట్రపతుల్లో 6 మందికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేయడం జరిగింది. నీలం సంజీవరెడ్డి గారికి కూడా భారతరత్న ప్రధానం చేయాలని భారత ప్రభుత్వానికి తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తో పిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు , చాకిలేటి వెంకటేశు, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# 'పెద్ది-లో కళింగాంధ్ర పలుకుబడి!

'గెలుపైనా, ఓటమైనా ఈ కొండకింద ఊరోడిదే అవ్వాల...' అంటున్నాడు పెద్ది. మైదానంలో ఆయన ఆట, పోరాటం దేనికోసమో తెలియాలంటే 'పెద్ది' సినిమా చూడాల్సిందే. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, టీజరు, పాటలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. రెండు ఆటల్ని కలిపి ఆడేవాడిగా 'పెద్ది' పాత్రని ట్రైలర్ పరిచయం చేసింది. క్రికెటర్‌గా, కుస్తీ యోధుడిగా రామ్‌చరణ్ టైటిల్ పాత్రలో కనిపించిన తీరు ఆకట్టుకుంటోంది.

"మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు. నేను పోరాడాను సారూ..." అంటూ రామ్‌చరణ్ చెప్పిన డైలాగ్ కథలోని లోతుని చాటుతోంది. రామ్‌చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్-ఇండియా యాక్షన్, స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'. ఈ చిత్రం జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో కళింగాంధ్ర మాండలికాన్ని ఉపయోగించారు. 1980ల నాటి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ క్రీడల నేపథ్యంలో సినిమా తెరకెక్కింది. జాన్వీ కపూర్, జగపతి బాబు, శివరాజ్‌కుమార్, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

"ఇక్కడ ఏ కుర్రాడిని అడిగినా ఫేవరెట్ ప్లే మారుతుంది కానీ... ఫేవరెట్ ప్లేయర్ మారడం లేదు," అనే డైలాగుతో ట్రైలర్‌లో చరణ్ ఎంట్రీ ఇచ్చాడు. "ఈ కుర్రాళ్లకు పెద్ది గుళ్లో దేవుడు కాదు... గ్రౌండ్‌లో దేవుడు" అనే డైలాగ్ కూడా ఆకట్టుకుంటోంది. "ఆటే నా పొగరు", "మాటలతో కాదు... ఆటతో బరిలో గెలిచే మగతనం ఎవరికుందో రమ్మను" వంటి డైలాగులు ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఉత్తరాంధ్ర యాసను ఈ సినిమా ఆద్యంతం వినియోగించారు. ప్రముఖ రచయిత చింతకింది శ్రీనివాసరావు స్క్రిప్టును ఉత్తరాంధ్ర మాండలికంతో తీర్చిదిద్దారు. గతంలో ఆయన 'ఘాటీ' చిత్రానికి కథ అందించగా, 'అరేబియా కడలి' వెబ్ సిరీస్‌కు కథ, మాటలు సమకూర్చారు.

కళింగాంధ్ర స్థానికతతో 'పెద్ది' సంభాషణలను ఆయన రంగరించిన తీరు ప్రత్యేకంగా నిలుస్తోంది. స్థానిక యాసభాషలతో వచ్చిన 'పుష్ప', 'రంగస్థలం', 'తండేల్', 'వాల్తేరు వీరయ్య' చిత్రాలు బాక్సాఫీసు వద్ద విజయాలు సాధించిన నేపథ్యంలో, 'పెద్ది'పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి.?

## బాలల చిత్రం 'సమ్మర్ హాలిడేస్'



ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై 'సమ్మర్ హాలిడేస్' అనే బాలల చిత్రం రాబోతోంది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసే కథతో దర్శకుడు శ్రీకర్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీ ఫేమ్ బేబి ఖుషి ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఖుషి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి బర్త్‌డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఖుషి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో చిరంజీవి కూతురి పాత్రలో నటించింది. ఇందులో ఆ చిన్నారి కీలక పాత్రతో మెప్పించనుందని చిత్రబృందం చెబుతోంది.

## లింగుస్వామి దర్శకత్వంలో నాగచైతన్య



అక్కినేని నాగచైతన్య 'తండేల్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుని, ప్రస్తుతం 'విరూపాక్ష' చిత్రంతో సెన్సేషన్ క్రియేట్ చేసిన కార్తీక్ దండు దర్శకత్వంలో 'వృషకర్మ' అనే మైథికల్ మిస్టరీ థ్రిల్లర్ చేస్తున్నారు. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుండగా, షూటింగ్ కొనసాగుతోంది. నాగచైతన్య మరో సినిమాలో నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఒకప్పుడు తనదైన మాస్, యాక్షన్ చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన కోలీవుడ్ సీనియర్ దర్శకుడు లింగుసామి ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. తెలుగులో రామ్ పోతినేని హీరోగా 'ది వారియర్' మూవీ తీసి భారీ డిజాస్టర్ అందుకున్న లింగుసామి ఇటీవల చైతు కోసం ఒక పవర్‌ఫుల్ మాస్ కథను సిద్ధం చేశారట. ఆ కథ విన్న నాగచైతన్యకు బాగా నచ్చడంతో సినిమా చేయడానికి ఒప్పుకున్నట్లుగా ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది.



# రాజస్థాన్ బౌలర్లను ఉతికారేసిన మార్ష్, ఇంగ్లిస్.. లక్నో భారీ స్కోరు

- రాజస్థాన్ రాయల్స్‌కు 221 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన లక్నో
- కేవలం 4 పరుగుల తేడాతో సెంచరీ చేజార్చుకున్న మిచెల్ మార్ష్ (96)
- మెరుపు అర్ధశతకంతో రాణించిన జోష్ ఇంగ్లిస్ (60)
- తొలి వికెట్‌కు 109 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన మార్ష్, ఇంగ్లిస్
- రాజస్థాన్ బౌలర్లలో రెండు వికెట్లు తీసిన యశ్ రాజ్ పంజా

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన లక్నో, నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 220 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (96), జోష్ ఇంగ్లిస్ (60) వీరవిహారం చేశారు.

ఇన్నింగ్స్ ఆరంభం నుంచే వీరిద్దరూ రాజస్థాన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. పవర్‌ప్లేలోనే 83 పరుగులు రాబట్టి తమ ఉద్దేశాన్ని స్పష్టం చేశారు. కేవలం 29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 60 పరుగులు చేసిన ఇంగ్లిస్.. తొలి వికెట్‌కు 109 పరుగుల భాగస్వామ్యం అందించి ఔటయ్యాడు. మరోవైపు, అద్భుతంగా బ్యాటింగ్ చేసిన మిచెల్ మార్ష్‌ను దురదృష్టం వెంటాడింది. 57 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 96 పరుగులు చేసి, సెంచరీకి కేవలం నాలుగు పరుగుల దూరంలో రనౌట్‌గా వెనుదిరిగాడు.



చివర్లో కెప్టెన్ రిషభ్ పంత్ (23 బంతుల్లో 35) కూడా వేగంగా ఆడటంతో లక్నో భారీ స్కోరు సాధించింది. రాజస్థాన్ బౌలర్లలో యశ్ రాజ్ పంజా 35 పరుగులిచ్చి రెండు వికెట్లు తీయగా, జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్ పడగొట్టాడు. మిగతా బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే రాజస్థాన్ 221 పరుగుల కఠిన లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది.



## ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు భారత జట్టు ప్రకటన.. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

ఆఫ్ఘనిస్థాన్‌తో జూన్ 6 నుంచి జరగబోయే ఏకైక టెస్ట్, మూడు వన్డేల సిరీస్ కోసం బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. ఈ రెండు ఫార్మాట్లకు యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. టెస్టు జట్టుకు కేఎల్ రాహుల్, వన్డే జట్టుకు శ్రేయస్ అయ్యర్ వైస్ కెప్టెన్లుగా ఎంపికయ్యారు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వన్డే జట్టులో చోటు దక్కించుకోగా, రోహిత్, హార్దిక్ పాండ్యాల ఎంపిక వారి ఫిట్‌నెస్ ఆధారంగానే ఖరారు కానుంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి లభించగా.. ఆంధ్ర క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డితో పాటు హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్ రెండు జట్లకు ఎంపికయ్యారు. అలాగే వన్డే జట్టులోకి ప్రిన్స్ యాదవ్, టెస్ట్ జట్టులోకి మానవ్ సుతార్ కొత్తగా అరంగేట్రం చేయనున్నారు.

### వన్డే జట్టు:

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ (ఫిట్‌నెస్ ఆధారంగా), విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, నితీశ్ కుమార్ రెడ్డి, హార్దిక్ పాండ్యా (ఫిట్‌నెస్ ఆధారంగా), ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబే, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, గుర్నూర్ బ్రార్

### టెస్ట్ జట్టు:

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, నితీశ్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుతార్, హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్

# జలధార-జలహారతి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం:** జలధార జల హారతి కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం స్టానిక కలెక్టరేట్ లోని వీడియో కన్ఫారెన్స్ హాల్ లో మడకశిర క్లస్టర్‌లోని అగలి, అమరాపురం, గుడిబండ, మడకశిర మండలాల సిబ్బంది ఇరిగేషన్ ఏఈ, లు ఎపిడి లు, ఎంపిడిఓ, ఏపిఓలు, అందరూ ఇంజనీరింగ్ సహాయకుడులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార–జలహారతి' కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలాల ప్రగతి పై అధికారులకు దిశా నిర్దేశము చేశారు ప్రగతిలో వెనకంజలో ఉన్న మండలాల వారికి మందలించడం జరిగింది. జిల్లాలోని అన్ని చెరువులు, కాలువలను త్వరితగతిన బాగు చేయాలి. ప్రతి చెరువులోకి నీరు చేరేలా చెరువు పూడికతీత పనులు, ఫీడేర్ కాలువలు పునరుద్ధరణ పనులు ,మరియు చెక్ డ్యాం పూడికతీత పనులు కి పరిపాలన మంజూరు కాబడిన పనులు త్వరిత గతిన సకాలంలో పూర్తి చేయాలి,ఈ ప్రక్రియలో అధికారులు అందరూ ముఖ్యంగా ఇరిగేషన్ అధికారులు అందరినీ కలుపుకొని 'జలధార–జలహారతి' పనులు వేగవంతం చేయాలని అలాగే మొబైల్ యాప్‌ను వినియోగించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ఎంపీడీఓలు , ఏపీఓలు పనిచేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పంచాయతీలో పనులు జరిగేలా చూడాలని, పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన నీడ, తాగునీరు, మెడికల్ కిట్లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.నిర్దేశించిన టార్గెట్ మేరకు ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిడబ్ల్యుఎంఏ పిడి విజయప్రసాద్ ప్రసాద్, నీటిపారుదల అధికారులు పాల్గొన్నారు.

# సత్యసాయి వాటర్ సప్లై కార్మికులను ఆదుకోవాలి




**వజ్రకరూరు – సూర్య వాస్తవం :** సత్యసాయి వాటర్ సప్లై కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వజ్రకరూరు మండలం కొనకండ్ల గ్రామంలో ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు, వైఎస్ఆర్టియు ఆధ్వర్యంలో సత్యసాయి వాటర్ సప్లై కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ ఐదు నెలలు జీతాలు ఇవ్వకపోతే ఏం తిని బతకాలి.ఎలా బతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మా జీవన గతి గురించి ఒక్కసారైనా జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే, మంత్రులు ఆలోచించారా, నీటి సమస్యలు లేకుండా చేస్తున్నామని ఒకవైపు ముఖ్యమంత్రి ప్రగల్బాలు పలుకుతున్నారు, కానీ కింద స్థాయిలో మంచినీరు వదిలే కార్మికుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదు. ఐదు నెలలు జీతాలు లేకుంటే మాకు ఆత్మహత్యలు గతేనా అని కార్మికులు అధికారులను ప్రభుత్వాన్ని అడిగారు.తక్షణమే పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల చేయాలి. పిఎఫ్ ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలి. నీటి పథకాన్ని మరింత బలోపేతం చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం చేశారు. లేకపోతే గ్రామీణ స్థాయి నుండి అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి పిలుపుని ఇవ్వాల్సి వస్తుందనేసి ఈ సందర్భంగా తెలియజేశారు. తక్షణమే సత్యసాయి నీటి సరఫరా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు ఐఎఫ్టియు వైఎస్ఆర్టియు నాయకులు పాల్గొనడం జరిగింది. గత ఐదు నెలలుగా జీతాలు అందకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆకలితో, ఆత్మహత్యల వైపు నెట్టబడు తున్నాయనే ఆవేదనలో ఉన్నాయి. ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయూ, వైఎస్ఆర్టీయూ వంటి అన్ని ప్రధాన కార్మిక సంఘాలు కలిసికట్టుగా ఈ నిరసనలో పాల్గొనడం సమస్య తీవ్రతను సూచిస్తోంది.

కొనకొండ్ల గ్రామంలో తీవ్ర నీటి సమస్యతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవలే గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియా ముందు వాళ్ళ నీళ్ల సమస్యను విన్నవించుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు నీరందించే కార్మికుల పొట్ట కొడుతున్నారని నాయకులు మండిపడుతున్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న 5 నెలల జీతాలను విడుదల చేయాలి. పీఎఫ్ , ఈఎస్ఐ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. సత్యసాయి నీటి సరఫరా పథకానికి ప్రత్యేక నిధులు కేటాయించి బలోపేతం చేయాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు కలెక్టర్, ఎమ్మెల్యే, మంత్రులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించకపోతే, అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని కార్మిక సంఘాలు స్పష్టం చేశాయి. నిజంగానే, ప్రజల దాహం తీర్చే కార్మికుల కడుపు మార్చడం ఎంతవరకు న్యాయం, ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా స్పందించి వారికి న్యాయం చేయాలని ఆశిద్దాం.

# ఉచిత రక్తదాన శిబిరం



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి మండలం గుత్తి పట్టణం ఆర్ బి గెస్ట్‌లో జెర్ ఎన్టీఆర్ 43వ జన్మదిన సందర్భంగా గుత్తి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ రాజు,సాదిక్ ఆ ధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయలసీమ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ గా తిరు పాలు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా గుత్తి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ రాజు మాట్లాడుతూ తా రక్ సినీ రంగంలోనే కాదు,సేవా కా ర్యక్రమాల్లో కూడా ఎంతోమందికి ఆ దర్శంగా నిలుస్తున్నారు. ఆయన స్ఫూర్తితో ఈరోజు రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమానికి సహకరించిన అభిమానులకు, మీడియా మిత్రులకు, రక్తదాతలకు ప్రత్యేక ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తాము. మరొక్కసారి మా అభి మాన నటుడు తారక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జై ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, శ్రీనివాసులు, అశోక్, మున్నా, బాల,శి వ,ఎంకె చౌదరి,సు ధాకర్ నాయుడు, నరేంద్రచౌదరి, బోర్ వెల్ నాగరాజు, సురేంద్ర, ఈరన్న, దేవేంద్ర, గుత్తి మండలం ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# తైక్వాండోలో ప్రతిభ చాటిన తాడిపత్రి క్రీడాకారులు



**తాడిపత్రి – సూర్య వాస్తవం :** గద్వాల్‌లో జరిగిన 16వ ఓపెన్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో అనంతపురం జిల్లా తాడి పత్రికి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ అనంతపురం జిల్లా కార్యదర్శి ఎం. సాయిబాబా ఈ వివరాలను వెల్లడించారు. కె. లోకేష్ గౌడ్ స్వర్ణ పతకం, జి. తాగూర్ హర్ష వర్ధన్, ఎం. తబ్రేజ్, పద్మ ప్రియ, సాహిక రజత పతకాలు, అయాన్ యూసుఫ్ జాయ్, ఎం. హర్షిత్ స్వరూప్ రెడ్డి కాంస్య పతకాలు సాధించారు. విజేతలను సాయిబాబా అభినందించారు. కోచ్ నరేష్ పాత్రను కొనియాడారు.

# కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగడదాం

**- రానున్న మున్సిపల్ స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళదాం**

**- ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**



**పులివెందుల – సూర్య వాస్తవం:** ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరంకుశత్వంతో అమలుపరుస్తున్న కూటమి ప్రభుత్వ విధానా లను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్లి రానున్న మున్సిపల్ మరియు స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఇటీవల కాలంలో అధిష్టానం ఆలోచన మేరకు పదవులు పొందినటువంటి పార్టీ శ్రేణులు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి అవినాష్ రెడ్డి పార్టీ కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అడ్డగోలు హామీలను ప్రకటించి అధికారం చేపట్టిన తరువాత ప్రజా సంక్షేమాన్ని మరిచి ప్రజలపై భారం పడే విధంగా ధరల పెంపు విధానాలతో ప్రజా వ్యతిరేకతను సొంతం చేసుకున్నదని అనవసరపు ఆర్భాటాలతో ముందుకు వెళుతున్న కూటమి ప్రభుత్వం త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకుంటుందని వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా మనపై కలదని పార్టీ శ్రేణులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సేవలపై ప్రజలకు పెరుగుతున్న అసంతృప్తి

**- లింగాల- పులివెందుల రూట్‌లో బస్సులు నిలుపుదల లేక ప్రజల ఆవేదన**




**పులివెందుల – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. కుటుంబ ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు కొంత ఉపశమనం కలిగించింది. అయితే, పథకం అమలు విషయంలో ఆర్టీసీ అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా వైఎస్సార్ కడప జిల్లాలోని లింగాల -- పులివెందుల రూట్‌లో ఆర్టీసీ బస్సుల వ్యవహారం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్ణయించిన స్టేజీల వద్ద బస్సులు ఆగకుండా నేరుగా వెళ్లిపోతున్నాయని మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఉచిత బస్సు పథకం ఉన్నా, బస్సు ఆగకపోతే ప్రయోజనం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల వద్ద బస్సులు నిలపాలని పలుమార్లు డ్రైవర్లు, కండక్టర్లకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. కొన్నిసార్లు మహిళలు చేతులు ఊపినా బస్సులు ఆగకుండా వెళ్లిపోతున్నాయని చెబుతున్నారు. దీంతో పాఠశాలలు, కళాశాలలు, ఉద్యోగాలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ఈ సమస్యపై ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "ఉచిత ప్రయాణం ప్రకటించడం మాత్రమే కాకుండా, సరైన సేవలు అందించడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి" అని స్థానికులు కోరుతున్నారు. రవాణా సదుపాయాలు గ్రామీణ ప్రజల జీవన విధానంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు సమర్థవంతంగా ఉండాలంటే, బస్సులు ప్రతి నిర్ణయిత స్టాప్ వద్ద ఆగేలా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి లింగాల -– పులివెందుల రూట్‌లో సమస్యలను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యాలకు నిండిపోయిన మురికికాలువలు

**- ఆమ్ ఆద్మీ పార్టీ**



**వేంపల్లె – సూర్య వాస్తవం:** వేంపల్లె పట్టణ పరిధిలోని ప్రతి ఒక్క నీటి వాలుగుంత మురికి గుంతలగా మారిందని మురికి కాలువలు ఐతే మట్టి గడ్డలా మారాయని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్,పులివెందుల నియోజకవర్గం ఇంచార్జి రహంతుల్లా అసహనం వ్యక్తం చేశారు.

స్థానిక 12వ వార్డులో కాలువలు ఎన్ డి పోయి మట్టి గడ్డను తలపిస్తుందనీ దాదాపు 25 రోజులు 30 రోజుల నుంచి కాల్వ పరిశుభ్రత కోసం సిబ్బందితోపాటు పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ లను డీపీవో లను కూడా తెలియజేసినప్పటికీ పరిశుభ్రత చేయలేకపోవడం తాగునీటి వాలు గుంతలలో చెత్తాచెదారం పేరుకు పోయి, వాలు గుంతల లీకు కావడం ఆనీళ్లు రోడ్లమీద ప్రవహిస్తున్న కూడా పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యపు దుర్మార్గపుచర్య కాదా అంటూ రహంతుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు మా నాయకుడు గొప్ప అంటే మా గొప్ప అంటూ నాయకుల భజనలు ఎక్కువయ్యాయి గాని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడంలో అటుకూటమి పాలకులు ఇటు వైసీపీ నాయకులు అన్ని విధాలుగా విఫలం చెందారని, ఈ తప్పిదలను గ్రహించి తాగునిటీ వాలు గుంతలు మృరికి కాలువల శుభ్రపరచాలని అధికాలను డిమాండ్ చేస్తున్నాం అనీ రహమతుల్లా అన్నారు. ప్రజలు కూడా ఎన్నికల సమయంలో డబ్బులకు ప్రహవితం కాకుండా 5ఏళ్లు మనకు సేవా చేసే సేవకుడిని ఎన్నుకోవాలి కాని డబ్బులతో మన 5ఎల్లా భవిష్యత్ హక్కులను కొన్నేవాడిని కాదని ప్రజలకు రహమతుల్లా సూచించారు .ఈ కార్యక్రమంలో 12వార్డుప్రజలు మహిళ్ళతోపాటు ఆప్ మండల సభ్యులు ఎస్ ఏం డి గౌస్. తదితరులు పాలొగొన్నారు.

# బడి బాటలో విద్యార్థుల నమోదు డ్రైవ్

**- అవగాహన కార్యక్రమం నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు మాబు సాహెబ్**



**కనేకల్ – సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా కలెక్టర్, మండల విద్యాధికారుల ఆదేశాల మేరకు కనేకల్ గ్రామంలోని మండల ప్రాథమిక బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాబు సాహెబ్ ఆధ్వర్యంలో స్టూడెంట్ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను కూరాకుల వీధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాబు సాహెబ్ తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఇతర సౌకర్యాల గురించి వివరించారు. చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థుల నమోదు పెంపుదలకు ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ ప్రవేశాల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )

# ఏపీసీసీ చీఫ్ షర్మిలమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రకాశంజిల్లా కు చెందిన వివిధ పార్టీల నాయకులు

**- షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**



**ఒంగోలు -సూర్య వాస్తవం:** ఒంగోలు (19) ఉమ్మడి ప్రకాశం జిల్లా కు చెందిన వివిధ పార్టీల నాయకులు ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సారధ్యంలో విజయవాడలోని ఏ వన్ కన్వెన్షన్ హాల్లో ఏపీసీసీ చీఫ్ శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి గారి సారథ్యంలో జరిగిన పార్టీ నూతన చేరికల సభలో జిల్లాలోని మార్కాపురం, అద్దంకి ,కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాలు చెందిన గత ఎన్నికలలో వివిధ పార్టీల తరపున పోటీ చేసిన అభ్యర్థులు ద్వితీయ శ్రేణి నాయకులు వైసిపి టిడిపికి చెందిన కార్యకర్తలు నేడు పెద్ద ఎత్తున షర్మిలమ్మ సమక్షంలో పార్టీలో చేరారు.

మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పొదిలి నగర పంచాయతీకి చెందిన మాజీ వైసిపి నాయకులు ముక్కర సామ్యూల్ శేఖర్, అలాగే కందుకూర్ నియోజకవర్గం కందుకూరు పట్టణానికి చెందిన గత ఎన్నికల్లో పిరమిడ్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి చేకూరి కృష్ణారావు, గత ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన మురళి యాదవ్, అలాగే అద్దంకి నియోజకవర్గానికి చెందిన గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన మందపాటి శ్రీనివాసరావు తదితర పార్టీల నాయకుల సారధ్యంలో దాదాపు 30 మందికి పైగా కార్యకర్తలకు షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు సి డబ్ల్యూ సి సభ్యులు పల్లంరాజు, మాజీ కేంద్రమంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్వలి, ఏఐసీసీ కార్యదర్శి శ్రీ గణేష్ యాదవ్ పాలక్ వర్మ అలాగే ప్రకాశం జిల్లాకు చెందిన కేకేసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కైపు వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సంతనూతలపాడు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పసుమర్తి సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య, ప్రకాశం జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్ వలి, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు చందు నాయక్, ప్రకాశం జిల్లా యన్ యస్యుఐ అధ్యక్షులు షేక్ ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.











# 17 మంది క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు అరెస్ట్

**- రూ. 1.34 లక్షల నగదు స్వాధీనం**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** మండలంలోని దర్గా హోన్నూరులో క్రికెట్ బెట్టింగ్ స్థావరంపై దాడులు నిర్వహించిన బొమ్మనహాళ్ పోలీసులు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ పర్యవేక్షణలో బొమ్మనహాల్ పోలీసులు క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లపై మెరుపు దాడి నిర్వహించారు.

కేసు వివరాలు :

బొమ్మనహాల్ మండలం, ధర్గాహొన్నూరు గ్రామములోని ధర్గా సమీపంలో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై సిక్స్, ఫోర్, ఔట్ మరియు గెలుపోటములపై నగదు బెట్టింగ్ నిర్వహించారు.ఈ బెట్టింగ్‌కు పాల్పడుతున్న 17 మంది యువకులను అరెస్ట్ చేసి రూ. 1,34,000/- నగదు మరియు 17 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఖచ్చితమైన సమాచారం మేరకు బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బీ . నబీ రసూల్ వారి పోలీస్ సిబ్బంది ఈ దాడులు నిర్వహించి, నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

# మూగబోతున్న చేనేత మగ్గాలు ఎనిమిది మాసాలుగా తగ్గని పట్టు మూగబోతున్న



**యాడికి - సూర్య వాస్తవం :** చేనేత కార్మికలకు ఆహారాన్ని అందించాల్సిన చేనేత మగ్గాలు మూగబోతున్నాయి. దాదాపు ఎనిమిది మాసాలుగా పట్టు ధరలు తగ్గక పోవటంతో చేనేత కార్మికులకు గిట్టుబాటు కావటం లేదు. దీంతో పనికి దూరంగా ఉండటం ఉత్తమం అని భావిస్తున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావటంతో పట్టు దిగుబడి పెరిగే అవకాశం లేకపోవటంతో సిల్క్ ధరలు తగ్గే అవకాశాలు లేవని చేనేత కార్మికులు అంటున్నారు. చేనేత మగ్గాలపై ఒక్కొక్క పట్టుచీర నేసేందుకు మూడు రోజుల సమయం పడుతుంది.

**రాయితీ పట్టు అందించి ఆదుకోవాలి**

చేనేత కార్మికులకు గతంలో అందించిన విధంగానే ప్రభుత్వం రాయితీ పట్టును అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం 200 యూనిట్లు చేనేత మగ్గాలకు, 500 యూనిట్లు మరమగ్గాలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నా ఈ సౌకర్యాన్ని వాడుకోలేని స్థితిలో ఉన్నామని వాపోతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అత్యధికం ఈ రంగంపై ఆధారపడినందున ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ఉమ్మడి జిల్లాలో చేనేత మగ్గాలు 18వేలు మరమగ్గాలు 25వేలు ఉన్నాయి.ప్రస్తుతం పట్టు ధర : రూ. 6,800.

# దళిత ద్రోహి జగన్

**కదిరి -సూర్య వాస్తవం :** గత ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులను నిరసిస్తూ ఎమ్మెల్సీ నక్కా ఆనందబాబు కారు డ్రైవర్ వి సుబ్రహ్మణ్యం హత్య చేసి ఇంటికి డోర్ డెలివరీ చేసిన వైసిపి నాయకుడు కు ఇంతవరకు వైకాపా పార్టీ నుండి సస్పెండ్ చేయకుండా కొనసాగింపు చర్యగా నేటి మే 19 తేదీని హత్యగావింపబడ్డ వి సుబ్రహ్మణ్యం సంస్మరణ దినంగా నిరసిస్తూ మంగళవారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా దండోరా నాయకులు జయరాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దళితుల పై దాడులకు నిరసిస్తూ నేటి దళిత వాడలలలో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు ,అంతేకాకుండా డాక్టర్ సుధాకర్ ను కరోనా సమయంలో హింసిస్తూ ,మానసిక ఒత్తిడి కి గురిచేసిన వైసిపి ప్రభుత్వం మే 21 నాటికి ఐదు సంవత్సరాలు కాలం గడుస్తున్నా ఆయన మరణానికి కారకులను నిర్ధారించలేకుండా కాలం గడిపేస్తున్న వైకాపా ప్రభుత్వ ఆగడాలకు నిరసన వ్యక్తం చేస్తూ 21 తేదీ దళితవాడలను సందర్శిస్తు నిరసన కార్యక్రమాలను చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్ కొలిమి జిలాన్ తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ తజ్మూల్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు గూని వాండ్ల మారుతి, గూని వాండ్ల చైతన్య, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం ఎన్ విశ్వనాథ్, గూని వాండ్ల రాజు తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు.




# చిన్న నేతలపై జ'గన్' ఎలివేషన్ ఇస్తున్న మాజీ సీఎం



**కర్నూలు-సూర్య వాస్తవం:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం తహతహలాడుతోంది. 2029 ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. అందుకోసం ఏ చిన్న అవకాశాన్ని కూడా జారవిడుచుకోవడం లేదు. ముఖ్యంగా పార్టీలో చేరికలను ప్రోత్సహించి.. బలోపేతం చేయాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక. అందులో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో మోపిదేవి శ్రీనివాసరావు అనే నేతను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. పేరులో మోపిదేవి ఉండడంతో.. ఒకప్పటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణకు సమీప బంధువు అని అంతా భావించారు. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేశారని.. ఆయనకు అక్షరాల 2800 ఓట్లు వచ్చాయని.. నోటాకు కంటే కాస్త ఎక్కువ ఓట్లు అని ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేరికల విషయంలో ఇప్పుడు భిన్న ప్రచారం నడుస్తోంది. ఆ పార్టీలో చేరేందుకు హేమా హేమీలు ముందుకు వచ్చేవారు. అటువంటిది ఓ రెండు వేల ఓట్లు వచ్చిన నాయకుడిని చేర్చుకోవడంలో జగన్మోహన్ రెడ్డి చూపించిన శ్రద్ధ ఇప్పుడు హైలెట్ అవుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ నుంచి సాకే శైలజానాథ్ చేరిన తర్వాత.. పెద్ద పెద్ద తలకాయలు వస్తాయని అంతా భావించారు. కానీ ఇప్పుడు చిన్న నాయకులను సైతం చేర్చుకునేందుకు జగన్మోహన్ రెడ్డి అంత ఆసక్తి చూపిస్తుండడం మాత్రం విశేషం. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడు రాజశేఖర్ రెడ్డి సన్నిహితులకు కనీస స్థానం లేదు ఆ పార్టీలో. ఇప్పుడు వారిని రమ్మంటూ పార్టీ నుంచి ఆహ్వానాలు అందుతున్నాయి. కానీ చిన్న నాయకులను సైతం పార్టీలో చేర్చుకునే క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అతి ఇప్పుడు చర్చకు దారితీస్తోంది.కాంగ్రెస్ పార్టీని విభేదించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు జగన్ మోహన్ రెడ్డి. ఎంతోమంది నేతలకు అవకాశాలు కల్పించారు. 151 మందికి ఎమ్మెల్యేలుగా ఛాన్స్ ఇచ్చారు. ఓ 40 మంది వరకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఓ 40 మంది వరకు ఎంపీలుగా అవకాశం ఇచ్చారు. ఓ 50 మంది వరకు మంత్రులుగా ఛాన్స్ కల్పించారు. వందలాది మందికి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. అటువంటి జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఓ చిన్న నేతను పార్టీలో చేర్చుకునే క్రమంలో ఇస్తున్న ప్రాధాన్యం అంతా ఇంత కాదు. ఒకప్పుడు ఎమ్మెల్యేలతో పాటు మంత్రులు కలిసేందుకు కూడా అపాయింట్మెంట్ లభించేది కాదు. అటువంటిది ఇప్పుడు ఒక చిన్న నాయకుడు కూడా పెద్ద నేతగా పరిగణిస్తుండడం మాత్రం గొప్ప విషయం..

కర్నూలులో సైతం

కర్నూలు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యాక్టివ్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఇటీవల కర్నూలు నగరంలో పర్యటించారు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. మంత్రిగా ఉన్న టీజీ భరత్ పైనే ఆరోపణలు చేశారు. అనేక రకాల విమర్శలు చేశారు. అదే స్థాయిలో టిడిపి నుంచి ఆయనపై కౌంటర్ అటాక్ ప్రారంభం అయింది. ఏదైనా వివాదం సృష్టించాలి అనుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రంగంలోకి దిగుతారు అనేది టిడిపి నేతలు వాదన. జగన్మోహన్ రెడ్డి వాడుకుంటున్న మనిషిగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై ఒక విమర్శ ఉంది. దానినే గుర్తు చేస్తున్నారు టిడిపి నేతలు. ఆయన కంటే వెనుక రాజకీయాల్లోకి వచ్చిన ఆయన సోదరి, అంటే పెదనాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు. కానీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాత్రం చట్టసభలకు ఇంతవరకు ఎన్నిక కాలేకపోయారు.కర్నూలు జిల్లాలో బైరెడ్డి కుటుంబానికి ప్రత్యేక రాజకీయ ప్రస్థానం ఉంది. ఆ ఫ్యామిలీ ఆది నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చింది. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తండ్రి కూడా ఎమ్మెల్యేగా వ్యవహరించారు. మంత్రి పదవి చేపట్టారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సైతం టిడిపి ద్వారా ఎన్నో పదవులు పొందారు. చట్టసభలకు ఎన్నికయ్యారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తమ్ముడు కుమారుడే సిద్ధార్థ రెడ్డి. ఆయనపై పలుమార్లు కేసులు నమోదయ్యాయి. ఫ్యాక్షన్ తరహాలో కామెంట్స్ చేస్తుంటారు. తనకు జైలు జీవితం కొత్త కాదు అన్నట్టు మాట్లాడుతుంటారు. తెలుగుదేశం పార్టీలో కొనసాగిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ సమయంలోనే సిద్ధార్థ రెడ్డి సైతం వైసీపీలో చేరారు. అయితే రాజశేఖర్ రెడ్డి తిరిగి బిజెపిలోకి వచ్చి అక్కడి నుంచి.. టిడిపిలో చేరిపోయారు. ప్రస్తుతం ఆయన కుమార్తె ఎంపీగా ఉన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటారు. పిట్ట కథలతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతుంటారు. అయితే చట్టసభలకు ఇంతవరకు ఛాన్స్ ఇవ్వలేదు జగన్మోహన్ రెడ్డి. పక్క జిల్లాల్లో సైతం చాలామంది నేతలకు అవకాశం కల్పించింది జగన్మోహన్ రెడ్డి. అటువంటిది ఉద్దేశపూర్వకంగానే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం లేదన్న విమర్శ ఉంది. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సొంత నియోజకవర్గం నందికొట్కూరు ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది. మరి అటువంటప్పుడు సిద్ధార్థ రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వచ్చు కదా. లేకుంటే వేరే అసెంబ్లీ నియోజకవర్గం కేటాయించవచ్చు కదా? అనే ప్రశ్న వినిపిస్తూ ఉంటుంది. 2014లో ఛాన్స్ దక్కలేదు. 2019లో అవకాశం ఇవ్వలేదు. 2024లో పరిగణలోకి తీసుకోలేదు. అయితే సిద్ధార్థ రెడ్డి మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం గట్టిగానే తపన పడుతున్నారు. ఎక్కడైనా వివాదాస్పద అంశాలను హైలెట్ చేయాలనుకుంటే జగన్మోహన్ రెడ్డి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని ప్రయోగిస్తారన్న టాక్ ఉంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.